సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో
మధిర రూరల్, ఖమ్మం రూరల్, సత్తుపల్లి ఆర్సీ,తల్లాడ

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సత్యనారాయణ, ఖమ్మం సూర్య బ్యూరో, సెల్ : 91820 39525

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




శుక్రవారం 6, సెప్టెంబర్ 2024 8 పేజీలు

# మన్యంలో కాల్పుల మోత

- మావోయిస్టు,పోలిసుల మధ్య ఎదురుకాల్పులు...
- ఆరుగురు మావోలు హతం...
- ఇద్దరూ పోలీసులకు తీవ్ర గాయాలు



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని రఘునాథపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు పోలీసులకు మధ్య గురువారం తెల్లవారుజామున ఎదురు కాల్పులు జరిగాయి. మావోయిస్టుల దళసంచారం గురించి సమాచారం తెలుసుకున్న తెలంగాణ గ్రేహౌండ్స్ దళాలు చేపట్టిన గాలింపు చర్యలలో మావోయిస్టు దళం ఎదురుపడింది.దీంతో తెలంగాణ గ్రేహౌండ్స్ దళాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. అయితే ఇందులో ఒక దళ కమాండర్ కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఎదురు కాల్పులలో ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులకు గాయాలైనట్టుగా చెబుతున్నారు. 2వ పేజీలో...

## హెటిరో సంస్థల, సింధు హాస్పిటల్స్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో చెక్కు అందజేత

వరద బాధితులకు సింధు హాస్పిటల్స్ బృందాలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటుతో వైద్య సేవలు

జిల్లా కలెక్టర్ కు కోటి రూపాయల చెక్కును అందజేసిన హెటిరో సంస్థల, సింధు హాస్పిటల్స్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి






**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డగా జన్మించి ఒక పారిశ్రామికవేత్తగా హెటిలో సంస్థను నెలకొల్పి తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఖండాంతరాలకు విస్తరింపజేసిన రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి ఖమ్మం జిల్లా వాసులకు, జిల్లాకు ఏ విపత్తు, ఏ ఆపద సంభవించిన నేను ఉన్నానంటూ ఆపన్న హస్తం అందించారు. గతంలో కూడా ఖమ్మం జిల్లాకు వరదలు సంభవించినప్పుడు కలెక్టర్ కి కోటి రూపాయలు విరాళం ఇచ్చిన సంగతి అట్లాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రాంతాలలో వరదలు సంభవించినప్పుడు అక్కడ కలెక్టర్ కి రూ. కోటి రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. 2లో...

## అక్రమ తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న 50 కేజీల గంజాయిని, ఒక కారును భద్రాచలంలో ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం టీం పట్టుకుంది.. వివరాల్లోకి వెళితే ఈ విధముగా ఉన్నాయి... ఒడిశా రాష్ట్రం మల్కాజ్ గిరి జిల్లాలో నిషేధిత గంజాయి కొనుగోలు చేసిన , 50 కేజీల అక్రమ గంజాయిని హైదరాబాద్ కారులో తరలిస్తుండగా ఖమ్మం ఎన్ఫోర్స్మెంటు టీం గురువారం భద్రాచలంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఒడిస్సా రాష్ట్రం మల్కాజ్గిరి జిల్లా నుండి చింతూరు మీదగా హైదరాబాదుకు తీసుక వెళ్తున్న ఆ వ్యక్తిని అధికారులు పట్టుకున్నారు.అక్రమ గంజాయితో పట్టుబడిన కారును



పట్టుకున్న అధికారులు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి గంజాయిని, తరలిస్తున్న కారును 1 సెల్ ఫోన్ ను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సీజ్ చేశారు.



8లో...

## ప్రభుత్వ సాయంతో పాటు మా సాయం కూడా...!

శుక్రవారం సాయంత్రనికల్లా బాధితుల అకౌంట్లలోకి రూ. 10వేలు

ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

ద్విచక్రవాహనం పై తిరుగుతూ వరద సహాయక చర్యలు పరిశీలన



5లో...

## మధిర నియోజకవర్గంలో మంత్రి తుమ్మల పర్యటన

భారీవర్షాలకు ముంపునకు గురైన పంట పొలాల పరిశీలన

రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని హామీ

కొన్ని అన్నివార్య కారణాలవల్ల ఆత్కూరు పర్యటన రద్దు

# వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్..**
**భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం**




**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)– ఎడతెరిపి** లేకుండ కురుస్తున్న భారీ వానలతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ అన్నారు.భద్రాచలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు తో కలిసి ఆయన పర్యటించారు. ముందుగా భద్రాచలం గోదావరి బ్రిడ్జి పై నుండి గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఇస్తా కాంప్లెక్స్, కరకట్ట లో తట్టు ప్రాంతాలలో పర్యటించి ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను గోదావరి వరదల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం భద్రాచలం చర్ల రోడ్డు లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యేతో కలసి పోరిక బలరాం నాయక్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లంతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు తెలంగాణలో కలిసి ఉన్న ఐదు గ్రామపంచాయతీలు ఆంధ్రప్రదేశ్ లో వీలీనం అయ్యాయని తిరిగి 5 గ్రామపంచాయతీ లేని తెలంగాణలో వీలీనం చేయుటకు నా వంతు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు భద్రాచలం అభివృద్ధికై ప్రత్యేక దృష్టి పెట్టి పని చేస్తానని అన్నారు.భద్రాచలం గోదావరి కరకట్ట ఎత్తు పెంచే విధంగా కృషి చేస్తానని,పోలవరం ప్రాజెక్టుతో ముంపుకు గురికానున్న కొన్ని గ్రామపంచాయతీల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడతానని అన్నారు.భద్రాచల ప్రాంతం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ,ప్రజలు ఆధర్యపడవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నా ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు.భద్రాచలం ముంపుకి గురి కానున్న పరిస్థితిని, పోలవరం బ్యాక్ వాటర్ తో, వరద ముంపు కు గురికాకుండ శాశ్వతమైన పరిష్కారం చూపే విధంగా పటిష్టమైన కార్యక్రమానికి భద్రాచల ప్రాంతం పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి సమస్య లేకుండ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రతి ఏడాది ఇస్తా కాంప్లెక్స్ స్లూయిజ్లు వద్ద లీకులతో పట్టణములో గోదావరి వరద నీటితో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి అవుతున్నాయని అ ప్రాంత ప్రజలు ఎంపీకి మెమోరండం అందజేశారు.. ప్రజలు ఇచ్చిన మెమోరండానికి ఎంపీ సానుకూలంగా స్పందించి ఆ సమస్యకు పరిష్కారం చేస్తానని అన్నారు.భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు, దీనికి 30 కోట్ల రూపాయలు అవసరమవుతుందని ,ఈఎంసి చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లి, భద్రాచలం టు వెంకటాపురం వరకు రోడ్లు విస్తరణ చేసి రవాణాకు, ప్రజా సౌకర్యానికి ఇబ్బంది లేకుండ త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి భద్రాచల నియోజకవర్గ ప్రాంతానికి భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి టెంపుల్ సిటీగా తీర్చిదిద్దే పనిలో ముందుంటానని ఎంపీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజి గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి ,పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బట్టా విజయ్ గాంధీ,తాండ్ర నరసింహారావు, బంబోతుల రాజీవ్, రమాకాంతు, కురిచేటి శ్రీనివాసు, సరేలే నరేష్ వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి కుమారి, యూత్ కాంగ్రెస్ సుధీర్, కొంటిశెట్టి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## హెటిరో సంస్థల, సింధు హాస్పిటల్స్ చైర్మన్ రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో చెక్కు అందజేత

ప్రస్తుతం కూడా గత కొద్ది రోజులలో ఖమ్మం పాలేరు ప్రాంతాలను అతలాకుతలం చేసిన తుఫాను ప్రాంతవాసుల సహాయార్థంఒక కోటి రూపాయలు విరాళం కలెక్టర్ కి అందజేయడం జరిగింది. అలాగే వారు, వారి కుమార్తె జ్ఞాపకార్థం అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా హైదరాబాదులో నిర్మించిన సింధు హాస్పిటల్ వైద్య బృందాలను, మందులను కలెక్టర్ కి అందుబాటులో ఉంచి వరద ప్రభావంగా వచ్చే వ్యాధులను అరికట్టే విధంగా కూడా వారి వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు ప్రతి రాష్ట్రానికి కోటి రూపాయలు చొప్పున రెండు కోట్ల రూపాయలను విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు.



# పలు పాఠశాలలో గురుపూజోత్సవం

**విద్యార్థులే టీచర్స్**





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. బొమ్మనపల్లి హైస్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మంగీలాల్ పాల్గొన్నారు. కాంప్లెక్స్ హెచ్. ఎం.మంగీలాల్ ను, బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్. ఎం.ఎం.జ్యోతిరాణి, అసిస్టెంట్ టీచర్ జె.పద్మ, అంగన్వాడీ టీచర్లు జి. విజయలక్ష్మి, విజయ, సిఆర్పి అబ్బయ్య లను ఘనంగా సన్మానించారు. టీచర్స్ డే కేక్ కట్ చేశారు. విద్యార్థులు టీచర్స్ గా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పొగాకు లక్ష్మి,ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ఉమెన్స్ గిల్డ్ సంయుక్త కార్యదర్శి నసీం పాషా, గ్రామ దీపిక రోజా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### బోడు కాంప్లెక్స్ పరిధిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ను బోడు కాంప్లెక్స్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోడు కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గూగులోత్ జగన్ ను ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ ఇచ్చాం జగన్, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హథిరాం, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ సారయ్యలు మాట్లాడారు. ప్రపంచంలో అత్యంత గొప్ప వృతి ఉపాధ్యాయ వృత్తి అని ఉపాధ్యాయుడు వెలుగుతున్న క్రొవ్వతి లాంటి వారని సమాజానికి కావలసిన మేధావులను తయారు చేసే కర్మాగారం తరగతి గది అని ప్రపంచాన్ని తరగతి గదిలో పిల్లలకు ఉపాధ్యాయులు పరిచయం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో పల్యా బాలాజీ స్వర్ణ లతా కనకయ్య పోడెం వెంకటేశ్వర్లు తిరుపతి తులసమ్మ సి అర్ పి చందర్ రావు, తులసిరాం, వెంకటేశ్వర్లు, భాస్కర్, బాలాజీ, సర్వన్, రవి,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు ఐటిడిఏ చేయుత

**గిరిజన కుటుంభాల అభివృద్దే లక్ష్యంగా ఐటిడి ఏ పనిచేస్తుంది.**

**భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్**



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజనుల అభివృద్దే లక్ష్యంగా ఐటిడిఏ పనిచేస్తుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్ అన్నారు.గిరిజన మహిళలు అభివృద్ధి చెంది భవిష్యత్తులో స్థిరపడి తమ కుటుంబాలను పోషించుకునే విధంగా సహాయ సహకారాలు ఐ టి డి ఏ అందిస్తుందని ఆయన తెలిపారు. గిరిజన మహిళలు సొసైటీగా ఏర్పడి సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని జీవనోపాధి పెంపొందించుకోవడానికి అన్ని విధాలుగా స్థిరపడాలని ఆయన సూచించారు.గురువారం తన ఛాంబర్ దుమ్ముగూడెం మండలం లోని మారాయి గూడెం గ్రామానికి చెందిన దుర్గా భవాని సెంట్రింగ్ యూనిట్ సభ్యులకు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ పథకము ద్వారా మంజూరైన రూ 25 లక్షల బ్యాంకు చెక్కును వారికి అందజేశారు. ఐదుగురు మహిళలు సొసైటీ ఏర్పాటు చేసుకొని సెంట్రింగ్ యూనిట్ ద్వారా చుట్టుపక్కల గ్రామాలలోనే కాకుండా వారికి చతిస్గడ్ రాష్ట్రం లోని గ్రామాలు అందుబాటులో ఉండడంతో సెంట్రింగ్ కు ఉపయోగపడే సామాన్లు సరసమైన ధరలకు అద్దెకిచ్చి ఉపాధి పొంది జీవనోపాధి పెంపొందించుకోవడం అభినందించ దగ్గ విషయమని అన్నారు. ఈ పరిశ్రమ స్థాపించుకోవడానికి యూనిట్ కాస్ట్ 25 లక్షలు, 15 లక్షలు సబ్సిడీ లభించిందని, సెల్ఫ్ కంట్రిబ్యూషన్ 2,50,000 , మిగతాది బ్యాంకు ద్వారా 7 లక్షల 50 వేలు రుణం తీసుకొని ఈ పరిశ్రమ నెలకొల్పుకున్నారని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇంకెవరైనా గిరిజన మహిళలు సొసైటీగా ఏర్పడి ముందుకు వస్తే తప్పకుండా చేయూత అందించి తప్పనిసరిగా సొంతంగా ఎం ఎస్ ఎం ఎ యూనిట్ ద్వారా వారికి నచ్చిన పరిశ్రమలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు అపక వెంకటమ్మ, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో కాల్పుల మోత

మొదటి పేజీ తరువాయి

సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అక్కడ పరిస్థితిని దగ్గరుండి మరీ పర్యవేక్షించారు. గాయపడిన గ్రేహౌండ్స్ పోలీసులను చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలం నుండి పోలీసు వారు స్వాధీనపరుచుకున్న సామాగ్రి ఏ కే -47 ఆయుధాలు - 02, ఎస్ ఎల్ ఆర్ ఆయుధం - 01, 303 రైఫిల్ 1, పిస్టల్ 1, దాని మ్యాగ్జిన్ తో పాటు లైవ్ రౌండ్లు,కిట్ బ్యాగులు, ఇతర సామాగ్రిని స్వాధీనపరచుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. లచ్చన్న దళానికి చెందినవారిగా గుర్తింపు ఈ ఘటనలో ఆరుగురు మహిళలతో సహా తొమ్మిది మంది మావోయిస్టులు మృతి చెందారు.



వీరు పీపుల్స్ గెరిల్లా లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కంపెనీ 2 సౌత్ బస్తర్ కు చెందిన వారిగా గుర్తించారు. ఇక తాజాగా జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన వారు లచ్చన్న దళానికి చెందినవారుగా సమాచారం

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** తుఫాను వలన పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు.టేకులపల్లి లో జరిగిన సమావేశంలో మాట్లాడారు .తుపాను వలన పంట నష్టపోయిన రైతాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని ,పంట నష్టాన్ని సమగ్ర సర్వే చేసి అన్ని పంటలకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు ,గుగులోతు రామచందర్ ,బాణోత్ వెంకట్రాం ,పొట్టయ్య,సమ్మయ్య,వినోద్, సూరయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలగవద్దు

### గణేష్ ఉత్సవాల పై అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష

### ఉత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

### భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి దామోదర్ రావు...



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో నేపథ్యంలో శాంతి భద్రతలకు విధాతం కలగవద్దని భద్రాచలం ఆర్డీవో దామోదర్ అన్నారు. ఈ నెల 7న జరగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డిఓ ఆదేశించారు.గోదావరి వరదలు పెరుగుతున్నక్రమంలో భక్తులు అతి ఉత్సాహానికి వెళ్లి ప్రమాదాలకు గురి కాకుండ ప్రశాంత మైన వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని, మండపాల దగ్గర భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండ సంబంధిత అధికారులు సమన్వయంతో అప్పగించిన పనులు బాధ్యతగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు.గురువారంసబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలుపై తీసుకోవలసిన కార్యాచరణ పై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన ఏర్పాట్లపై తీసుకోవలసిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్ , గ్రామపంచాయతీ, ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సంప్రదించి వారికి సహకరించి భక్తులకు గాని వినాయక మండలి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు కానీ ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేటట్లు చూడాలని సూచించారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో 24 గంటలు ఆడిట్ నిర్వహించాలని, మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్నందున మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన మేరకు గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధమైనందున నిమజ్జన ప్రదేశాలకు వెళ్లే వాహనాలకు రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని, ఈ విషయాన్ని అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాలు జోలికి వెళ్లవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉండే విధంగా చూడాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ హరిలాల్, దేవస్థానం ఈఈ రవీందర్, ఐటిసి చంగల్ రావు, తాసిల్దారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపుటంచులో జగదీష్ కాలనీ



దేవస్థానం నిర్మించిన చెరువు కట్ట తెగే ప్రమాదం..

చెరువు కట్ట తెగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని తక్షణమే సమస్య పరిష్కరించాలి

సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్..

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వానలు భద్రాచలం పట్టణం, జగదీష్ కాలనీ శివారులో దేవస్థానం శాఖ వారు నిర్మించిన చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని, చెరువు కట్ట మట్టి జారిన ప్రాంతంలో ఇసుక బస్తాలు వేసి కట్ట తెగకుండ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. గురువారం ఉదయం జగదీష్ కాలనీ ప్రజలతో కలిసి గడ్డం స్వామి చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల క్రితం దేవస్థానం భూమిలో దేవస్థానం అధికారులు చెరువు నిర్మాణం చేపట్టారని నిర్మించిన చెరువు కట్ట ను పటిష్టంగా నిర్మించకుండ, శాశ్వతమైన పరిష్కారం లేకుండ తాత్కాలికంగా కట్ట పోయడం జరిగిందని, నేడు కురుస్తున్న వర్షాలకు చెరువులో పూర్తిగా నీరు చేరి చెరువు కట్ట పైనుండి నీరు పారడంతో చెరువు కట్ట కుంగి, మట్టి జారిపోయి కట్ట తెగే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. కట్ట పైనుండి చెరువు నీరు కాలనీలోకి ప్రవేశించి కాలనీలోని ఇల్లు మొత్తం ముంపుకు గురయ్యాయన్నారు..చెరువు కట్ట తెగితే జగదీష్ కాలనీతో పాటు ఎల్బీజీ నగర్ ,రాజుపేట కాలనీ లోని అనేక కుటుంబాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సిపిఎం వార్డు కన్వీనర్ అంబోజురత్నం, పార్టీ శాఖ సభ్యులు సౌభాగ్యం జ వెంకటేశ్వర్లు,మోహన్ రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో గురుపూజోత్సవ వేడుకలు







**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణణ్ జన్మదినాన్ని పురస్కరించుకోని విద్యార్థిని, విద్యార్థులు గురువులను సత్కరించి వారి ఆశిస్సులు పొందారు. మహానీయుల ఔన్నత్యాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగివుండాలని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ అభిలాషించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఫాతిమాలు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ఇల్లందు మండలంలోని రేపల్లెవాడ, చల్లసముద్రం గ్రామ పంచాయతీల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కాలినడకన పర్యటించారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావం మూలంగా పంట నష్టపోయిన రైతులను ఆయన ఓదార్చారు. పంట నష్టం జరిగిన ప్రతీరైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పంట నష్ట పోయిన రైతుల వివరాలు వీలైనంత త్వరగా సేకరించి ప్రభుత్వం తరుపున పంటనష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి భిక్షం,పోటు రవి, బాణోత్ శారదా,మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాసరావు,మండల రాము,ఆముదాల ప్రసాద్,పూనెం శ్రీరాములు,నట్ల శ్రీను, కావటి వెంకన్న,మోడెం కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి పరీక్ష ఫీజులు ఈనెల 20 లోపు చెల్లించుకోండి

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ ఫస్ట్ అండ్ సెకండ్ ఇయర్ సెమిస్టర్ పరీక్ష ఫీజులు ఈనెల 20 లోపు ఎలాంటి రుసుము లేకుండా చెల్లించుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ వై చిన్నప్పయ్య, కోఆర్డినేటర్ బి నాగేశ్వరరావు తెలియజేశారు. ఆలస్యంగా చెల్లించే విద్యార్థులు ఈనెల 30 లోపు రూ 500 అపరాధ రుసుముతో చెల్లించవచ్చునని, అదేవిధంగా చివరి తేదీ అక్టోబర్ 8 వరకు వెయ్యి రూపాయల అపరాధ రుసుముతో చెల్లించవచ్చని వారు తెలిపారు. పరీక్ష లు అక్టోబర్ 28 నుండి నవంబర్ 4 వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దేదే వారే ఉపాధ్యాయులు

### గురుపూజోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిన్నప్పయ్య



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** మట్టిలో మాణిక్యాలను ఏరిన విధంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దె వారే అధ్యాపకులని ఇల్లందు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై చిన్నప్ప పేర్కొన్నారు. గురుపూజోత్సవ దిన సందర్భంగా స్థానిక డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చిన్నప్పయ్య మాట్లాడారు. విలువలతో కూడిన విద్య విద్యార్థిని విద్యార్థులకు బాధ్యతమై ఉన్న పౌరులుగా తీర్చి దిద్దిన రోజు గురువులకు విలువలు వస్తాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అర్థశాస్త్ర ఆధ్యాపకులు డాక్టర్ బి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిన్నప్పయ్యను అధ్యాపకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ టీ ప్రభాకర్ రావు,డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పి వెంకటేశ్వర్లు, జి శేఖర్, టి సురేందర్, టి. రాజు, జి. ఎస్ ఈశ్వర్, ఎం రాజు, ఆఫీస్ స్టాఫ్ డి. వెంకటేశ్వర్లు, టి శ్రీకాంత్, పి లక్ష్మణరావు, వై సుజాత,ఎస్ కే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**ఇల్లందుటౌన్,సూర్య( మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ భూపేష్ నగర్ గ్రామంలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంగన్ వాడి కేంద్రంలో పని చేస్తున్న లక్ష్మి టీచర్ని పిల్లలు గ్రామస్థులు కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిల్లలు,గ్రామస్థులు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, వంకుడోత్ విజయ్ కుమార్,సురేష్, సుజిత్,కళ్యాణ్, బాల వసంత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని వరదలతో నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం ప్రకటించాలి







- ఇండ్లు కోల్పోయిన పేదలకు పరిహారం, పక్కా గృహాల మంజూరికి కృషి
- డిడిఆర్ఎఫ్ సిబ్బంది సేవలు భేష్
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడతాం
- ఇసుక మేట వేసి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం
- కిన్నెరసాని పరివాహక ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే

**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)–** కిన్నెరసాని వరదలతో నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం ప్రకటించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని దంతల బోర్, సంగం తదితర వరద ముంపు ప్రాంతాలలో అధికార యంత్రాంగం తో కలిసి కూనంనేని పర్యటించారు. జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి బాధిత రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగం తక్షణమే వరద వల్ల వచ్చిన నష్టాన్ని తక్షణమే అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు పరిహారం, పక్కా గృహాల మంజూరికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కిన్నెరసాని ముర్రేడు వాగు వరదల్లో చిక్కుకున్న పశువుల కాపరులలో మిగిలిన ఒక్క వక్తిని రక్షించేందుకు డీడిఆర్ఎఫ్ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని, సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలని సిబ్బందిని కోరారు. డిడిఆర్ఎఫ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో ఇటువంటి వరద ముప్పు వాటిల్లకుండా శాశ్వత పరిష్కారం చూపించడానికి చర్యలు చేపడతామని తెలిపారు. కరకట్టల నిర్మాణానికి అంచనాలు వేసి తక్షణమే అందించాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన ప్రతికుటుంబాన్ని, రైతులను, ఇసుక మేట వేసి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఇండ్లుకోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి, సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డి సుధాకర్, అధికారులు తహశీల్దార్ వివేక్, ఎంపిడీవో కె. విజయభాస్కర్, డిఈ పిఆర్ రామకృష్ణ ఎంపీవో బి. నారాయణ, ఇరిగేషన్ శాఖ ఏఈ మంగు, వ్యవసాయ అధికారి శంభోశంకర, హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ రాజు రూరల్ ఎస్సై సురేష్ వివిధ శాఖల అధికారులు, సీపీఐ నాయకులు ముత్యాల కిరణ్ కుమార్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, వైస్ గిరి, ఉప్పు శెట్టి రాకేష్, ఎరుకుల వెంకటేశ్వర్లు, లాల్ పాషా, మాజీ సర్పంచులు బాదావత్ శ్రీను, భూక్యా విజయ్, మాలోత్ హరి, మాజీ ఎంపీటీసీ బాణాత్ రంజిత్, సుంకర రంగారావు, సపవత్ వెంకటరమణ, వేములపల్లి రాజశేఖర్, రవీందర్, ఆదినారాయణ, జర్పుల మోహన్, చంచల్పురి శీను, సాయిలు శీను, ప్రేమ్ కుమార్, బాదావత్ శ్రీనివాస్, వెల్లంకి శివరావు, అంచా శ్రీనివాసరావు, సత్యనారాయణ రాజు, అండగా పురుషోత్తం, రాంబాబు తదితరులు ఉన్నారు.

# రైతులకు అధైర్యపడొద్దు అండగ ఉంటాం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** వర్షాలు, వరదల వల్ల దెబ్బతిని పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు భరోసానిచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ రూరల్ మండలం దంతెలబోర పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా నష్ట పోయిన రైతులకు భరోసా కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి, పత్తి, తదితర పంటలు వేసి నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు ఇచ్చిన పంపించి నష్టపోయిన పంటల నివేదికల ద్వారా రైతులందరికీ న్యాయం చేస్తామన్నారు. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూసుకుంటామన్నారు. తెలంగాణ వచ్చాక గత ప్రభుత్వం రైతులకు ఎలాంటి పంట నష్టం అందించలేదన్నారు. పంట నష్టం అంచనా వేసి ప్రతి ఎకరాకు పక్కాగా నష్ట పరిహారం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. ఆయన వెంట జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, జయప్రకాష్ యాదవ్, బొల్లం ఉదయ్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ మెంటం రాము, రాంబాబు, నాగరాజు, మల్లిఖార్జున్, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎమ్మార్జీ నారాయణ స్కూల్లో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్న్యూస్)–** సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని ఎమ్మార్జీ నారాయణ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను అత్యంత ఆదరాభిమానాలతో పూలజల్లు ను కురిపిస్తూ శాలువాతో సత్కరించి విద్యార్థులు తమ భక్తి ప్రవృత్తులను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అ పాఠశాల కరస్పాండెంట్ వంగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ మూర్తి ప్రధమ ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగాను సేవలందించిన మహెూన్నత ఉపాధ్యాయుడని పేర్కొన్నారు. వివిధ యూనివర్సిటీలలో ఆచార్యునిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణ మూర్తి విదేశాల్లో సైతం పాఠాలను బోధించమని ఆహ్వానాలు అందేవని తద్వారా ఎన్నో దేశాలలో ఉపన్యాసాలు ఇచ్చి భారతదేశ గౌరవ ప్రతిష్టలను పెంపొందించాడని ఆయన పేర్కొన్నారు. సర్వే రాధాకృష్ణమూర్తి మన దేశానికి సర్వోన్నత దేశ ప్రథమ పౌరుడు గా రాష్ట్రపతి పదవిని అలంకరించి దేశ విదేశాలలో మన దేశం కీర్తి పతాకాలను పెంపొందించాడని ఆయన కొనియాడారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన కోరిక మేరకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రతి ఏటా దేశంలోని అన్ని విద్యాసంస్థలు ఘనంగా జరుపుకుంటున్నాయి.

# జలమయమైన ఐదవ వార్డు లోతట్టు ప్రాంతం







### అధికార,ప్రతిపక్ష నాయకుల విస్తృత పర్యటన

### బర్ల పెంట ప్రాథమిక పాఠశాలలో పునరావాస కేంద్రంలో భోజనాలు ఏర్పాటు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** జలమయమైన లోతట్టు ప్రాంతం ఐదో వార్డులో ఇండ్లలోకి నీరు వచ్చి వీధులన్నీ జలమయం అవ్వడంతో బర్ల పెంట ప్రాథమిక పాఠశాల ను పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేసి నిర్వాసితులకు భోజనాలను అందిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం అధికారపక్ష, ప్రతిపక్ష ప్రజా నేతలు ఐదో వార్డులో వేర్వేరుగా విస్తృతంగా పర్యటించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, ఐదవ వార్డు కౌన్సిలర్ ఎలమందల వాసు వీణ, కౌన్సిలర్లు జె కే శీను, తోట లలిత, రవితేజ, సిలువేరు సత్యనారాయణ, ఘాజి, ఎస్కె.అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, దేరంగుల పోశం, చిల్ల శ్రీనివాసరావు, ప్రజలకు మనో ధైర్యం కల్పిస్తూ తాము ఉన్నామని భరోసానిస్తూ విస్తృతంగా పర్యటించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాల వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతుందని ముందస్తు చర్యగా బుగ్గ వాగు పూడికతీత పనులను పిచ్చి చెట్లు చెత్తాచెదారాన్ని సిల్ట్ ను తొలగింప చేసినందు వల్ల అలుగుపడి భారీ ఎత్తున జల ప్రళయం సంభవించినప్పటికీ ఇల్లందులో ప్రాణనష్టం కొంతమేర ఆస్తి నష్టం జరగకుండా కాపాడరని పట్టణ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. లోతట్టు ప్రాంతమైన 5వ వార్డులో అవార్డు కౌన్సిలర్ ఎలమందల వాసు వీణ ముందుచూపుతో బర్లపెంట రింగుల బ్రిడ్జి లో పేరుకుపోయిన పిచ్చి చెట్లను, చెత్త చెదారాన్ని ప్రోకలైన్ తొ తొలగింప చేసి బుగ్గ వాగు నీరు సక్రమంగా పారుదల చేసేటట్టు చేయడంతో కొంత మేరకు ఇళ్లలోకి నీళ్లు రాకుండా చేశారని పలురు పేర్కొనడం గమనార్హం.

# కలెక్టర్ స్పందించిన తీరు హర్షణీయం

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

### వాగులో చిక్కుకున్న వారు సురక్షితం

### 6 గంటలకు పైగా అక్కడే ఉండి పరిస్థితి సమీక్షించిన సీతారాములు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రకృతి ప్రకోపానికి పంటలు దెబ్బతిని రైతన్నలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పంట నష్టపోయిన వారిని దంతెలబోర ప్రాంతంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పర్యటించారు. ఈ క్రమంలో కిన్నెరసాని గేట్లు ఎత్తివేత వల్ల వరద ఉధృతిలో పాల్వంచ మండలం దంతెలబోర రైతులు చిక్కుకున్నారన్న సమాచారం అందుకున్న ఆయన హుటాహుటిన అక్కడికి చెరుకుని జిల్లా కలెక్టర్, తహసీల్దార్ లకు విషయాన్ని ఫోన్ ద్వారా వివరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో ఆఘమేఘాల మీద యంత్రాంగాన్ని అలెర్ట్ చేశారు. వాగు వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించి రైతులకు సంబందించిన వివరాలను నాగా సీతారాములు ద్వారా తెలుసుకున్నారు. సుమారు 6 గంటలకు పైగా అక్కడే ఉండి పరిస్థితి సమీక్షించిన సీతారాములు మాట్లాడుతు తనకు సమాచారం తెల్సిన వెంటనే కలెక్టర్, తహసీల్దార్ లకు విషయం చెప్పానని కలెక్టర్ స్పందించిన తీరు అద్భుతమని, అందరిని క్షేమంగా తీసుకు వచ్చే వరకు ఆయన అక్కడే ఉండటం చూస్తే ప్రజల పట్ల ఆయనకున్న భాధ్యత స్పష్టం అవుతుందన్నారు.

# మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా సర్వేపల్లి జయంతి వేడుకలు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలోని మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ గురువులకు పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గురువులకు పాదాభివందనం చేసి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ హెచ్ఎం సర్వేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి యావత్ ప్రపంచ ఉపాధ్యాయ గురువని ఆయన కొనియాడారు. దేశ విదేశాలలో ఆయన ఉపన్యాసం కొరకు క్యూ కట్టే వారిని తెలిపారు. అలాంటి మహెూన్నత వ్యక్తి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి మన దేశ సర్వోన్నత పదవి రాష్ట్రపతి పదవిని పొంది దేశ విదేశాలలో దేశ ప్రతిష్టను నిలబెట్టారన్నారు. అలాంటి పదవులు పొంది దేశ కీర్తిని నలువైపుల చాటాలని విద్యార్థులకు ఆయన ఉద్భోధించారు.

## అధ్యాపకుల దినోత్సవ సందర్భంగా వరద బాధితులకు యస్ బి ఐ టి విద్యార్థుల అన్న దానం






**ఖమ్మం, సూర్య బ్యూరో :** భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది, గౌరవప్రదమైనది అని యస్ బీ ఐ టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక కళాశాలలో గురువారం నిర్వహించిన సమావేశములో ప్రసంగిస్తూ అధ్యాపక వృత్తి ఉద్యోగం కాదని, ఇది ఒక భాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సేనియర్ అధ్యాపకులైన గంధం శ్రీనివాసరావు, గ్లోరీ విక్టోరియాలను వారు సన్మానించారు. అధ్యాపకుల దినోత్సవం ను పురస్కరించుకొని, యస్ బి ఐ టి మరియు ఆర్ జే ఏసీ కళాశాలలు సంయుక్తంగా గురువారం వరద భాదితులకు జుబ్లీ క్లబ్ ప్రాంతములోని సారధి నగర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల కృష్ణమాట్లాడుతూ వరదా భాదితుల సహాయ కార్యక్రమలకు విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం ఎంతో గర్వనీయమని తెలిపారు. అధ్యాపకులు మరియు విద్యార్దులు ఈ కార్యక్రమంలో పాల్గొని సుమారు 300 మందికి భోజనం సమకూర్చినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రానున్న 3 రోజులలో కూడా పలు ప్రాంతాలలో అన్నదానం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ రాజ్ కుమార్, లింగయ్య అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, జి. ప్రవీణ్ కుమార్, డా|| యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. కోఆర్డినేటర్ జి. ప్రభాకర్, పాషా , విద్యార్థులువ, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గంలో మంత్రి తుమ్మల పర్యటన







### భారీవర్షాలకు ముంపునకు గురైన పంట పొలాల పరిశీలన

### రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని హామీ

### కొన్ని అన్నివార్య కారణాలవల్ల ఆత్కూరు పర్యటన రద్దు

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** కురిసిన భారీ వర్షాలవల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ముందుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. గురువారం మధిర నియోజకవర్గంలో మధిర,ఎర్రుపాలెం మండలాలలో వరద ముప్పు ప్రాంతాలలో రైతులు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించడానికి వచ్చినా ఆయన ఎర్రుపాలెం మీనవోలు గ్రామాలతో పాటు మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామములో నీట మునిగిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులను అధైర్య పడవద్దని ధైర్యం చెప్పినారు,ప్రభుత్వం నష్టపోయిన ప్రతి ఒక్క రైతులు ఆదుకుంటుం దన్నారు. అనంతరం మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలోని పంట పొలాలను పరిశీలించవలసి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల కార్యక్రమాన్ని రద్దు చేసుకొని హుటాహుటిని ఖమ్మం వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ,నల్లమల్ల వెంకటేశ్వరావు,మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ, కర్ణాటీ రామారావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగాలు కల్పించాలని... సోలార్ ప్లాంట్ ముందు ధర్నా






### సెక్యూరిటీల ధర్నాకు సిబ్బందికి సంఘీభావం తెలిపిన మాజీ ప్రజా ప్రతినిధులు

### కారేపల్లి సిఐ జోక్యంతో ఆందోళన వాయిదా.. కార్మిక నాయకులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** :సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్5) మండలంలోని ఉసిరికాయలపల్లి కొత్తగా ఉన్న సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న 35 మంది సెక్యూరిటీ గార్డులను అక్రమంగా తొలగించడానికి నిరసిస్తూ ఈరోజు సోలార్ ప్లాంట్ ముందు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా అధ్యక్షులు పూనెం శివరాం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు తేజ నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..భూ నిర్వాసితులు భూములు కోల్పోయిన వాళ్లు సింగరేణి కాలుష్యానికి బాంబుల శబ్దానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న భూనిర్వాసితుల,పిల్లలు సోలార్ ప్లాంట్ లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారు, 8 నెలలుగా పని చేయించుకుని గత మూడు రోజులుగా సెక్యూరిటీ గార్డ్లను తొలగించడం అన్యాయమని అక్రమం అని అన్నారు.తొలగించిన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కారేపల్లి ఎస్సాసోలార్ ప్లాంటు ముందు జరుగుతున్న ఆందోళన దగ్గరకు వచ్చి నాయకులతో చర్చించారు. సిఐ స్టేషన్కు రమ్మనడంతో కారేపల్లి,సిఐని కలిసిన మాజీ ప్రజా ప్రతినిధులతో యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు,అనంతరం సిఐ సింగరేణి జీఎం,సోలార్ కాంట్రాక్టర్ అనిల్ తో ఫోన్లో మాట్లాడారు,జీఎం గారు శనివారం మాట్లాడదాం అన్నారు. ఎటువంటి ఆందోళనలు చేయవద్దని,నేను మాట్లాడతానని,జీఎం శనివారం కలుస్తామని అన్నారు.ప్రజా ప్రతినిధులు,కార్మికులు అంగీకరించడం జరిగింది,ఈ కార్యక్రమం తాత్కాలికంగా రెండు రోజులు వాయిదా వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు,ఐఎఫ్ టియు,యూనియన్ నాయకులు అబ్దుల్ నబి షేక్ యాకుబ్ షావలి,తాళ్లూరి కృష్ కారేపల్లి,మాజీ జడ్పిటిసి,వాంకుడోత్ జగన్ నాయక్, ఉసిరికాయలపల్లి,మాజీ సర్పంచులు, భానోత్ బన్సీలాల్ భాగ్యనగర్, ఇస్లావత్ బన్సీలాల్ ,పోలంపల్లి,ధారావత్ బద్రునాయక్,గూగులోత్ సక్రు,కాంగ్రెస్ నాయకులు బోడ రవి,ఆదివాసి ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డులు,గాంధీ ఏ కిరణ్ జి శివ లాల్ కుమార్,వీరేందర్ సింగ్ వాసం కిషోర్ కే శ్రీను ఆర్ వెంకటేశ్వర్లు కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

### అన్నపూర్ణమ్మకి నివాళులర్పించిన మంత్రి తుమ్మల ,ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ సత్తుపల్లి పట్టణం – లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్– సత్తుపల్లి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుళ్ళ నరసింహా రావు అమ్మ చల్లగుళ్ళ అన్నపూర్ణమ్మ దశ దిన కర్మ సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ హాజరై అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆకేరు వాగులో మృతి చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని తండ్రి చిత్రపటాలకు ఘనంగా నివాళులు

### మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటాం.. తాండ్ర వినోద రావు

### ధనసరి సమ్మన చిత్రం పట్టానికి ఘనంగా నివాళులర్పించిన వినోద రావు





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్5)మండలంలోని పలు గ్రామాలలో పరామర్శలు.. పేరుపల్లి గ్రామంలో మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు ధనసరి శ్రీను తండ్రి ధనసరి సమ్మన ఇటీవల మృతి చెందాడు.ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి..ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి బిజెపి నాయకులు తాండ్ర వినోద రావు శ్రీను కుటుంబాన్ని పరామర్శించి వారికి సానుభూతిని తెలియపరిచారు. దధనసరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్, జిత్త నాయక్, తదితరులు పాల్గొన్నారు.గంగారం తండాలో ఐదు రోజుల క్రితం వరదలో కొట్టుకు పోయి ప్రాణాలు కోల్పోయిన యువ సైంటిస్ట్ నునావత్ అశ్విని ఆమె తండ్రి మోతీలాల్ కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించిన బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఎన్నో సేవలు చేయాల్సినటువంటి యువ శాస్త్రవేత్తను ఆకేరు వర్దలో కొట్టుకు పోయి మృతి చెందిన విషయం తెలిసి మనసు ఎంతో కలిసి వేసిందని ఆయన అన్నారు.అశ్విని ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను. మాపై నాయకులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎక్స్ గ్రేషియా త్వరలోనే అందజేస్తామన్నారు.మృతి చెందిన కుటుంబానికి అదేవిధంగా మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సింగరేణి మండల బిజెపి అధ్యక్షుడు మేకల మల్లేష్ మాట్లాడుతూ మృతి చెందిన వారికి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు లక్షల రూపాయలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ద్వారా త్వరలో అందజేస్తామని,మోతిలాల్ డాక్టర్ శాస్త్రవేత్త అశ్వినికి ప్రత్యేక నివాళులు అర్పించారు. అట్లనే పేరేపల్లిఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు,జిల్లా ప్రధాన కార్యద్శి శ్యామ్ రాథోడ్,మోర్చ నాయకులు రవి రాథోడ్,మోహన్, కారేపల్లి మండల నాయకులు మల్లేష్,సుజాత, మాన్సింగ్, హాతీరామ్ జిత్త నాయక్ పొదెం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం..

### సిఐటియు పారిశుధ్య కార్మికులు

### గ్రామపంచాయతీ కార్మికుడుకు ఎపె శ్రీనుకు...తోటి కార్మికులు,మృతుని కుటుంబానికి బియ్యం వితరణ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్5)మండల కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి మండలంలోని 41 గ్రామపంచాయతీ కార్మికుల సహకారంతో 50కేజిల బియ్యం, 8000 రూపాయల నగదు మృతి చెందిన ఏపే శ్రీను కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది.అందించడం.ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ ..ఏపె శ్రీను కుటుంబం పేద గిరిజన కుటుంబం అని,కుమార్తెలతో కూడిన కుటుంబం అని,నిత్యం అనారోగ్యంతో,ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబమని,కేవలం గ్రామపంచాయతీ కార్మిక వృత్తిమీదనే జీవించే కుటుంబమని,ఆ కుటుంబానికి సహకరించాలని మంచి ఉద్దేశంతో మండలంలోని గ్రామపంచాయతీలకు సంబంధించిన కార్మికులు తమ తోటి కార్మికునికి సహకరించే విధంగా ఐక్యంతో ఈ సహకారాన్ని అందించారని కె నరేంద్ర పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ విధానం అమలు చేస్తూ వారి శ్రమను దోచుకుంటున్న పరిస్థితి ఉన్నదని కేవలం 9000 జీవితంతో ఆర్థిక సమస్యలు తో కుటుంబం గడవక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారికే కనుక కనీస వేతనం 26,000 అమలు జరిపి,పర్మినెంట్ చేసి ఉంటే,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి ఉంటే వారి జీవితం సుఖమయం అయి ఉండేదని,శ్రీను అనారోగ్యంతో మరణించడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే స్థితి ఉన్నదని అందుకొని ప్రభుత్వం శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామపంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం, పెర్మనెంట్ చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కె నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ హుస్సేన్ ,ఎస్ నాగేశ్వరరావు,కోశాధికారి గుగులోతు శ్రీను,నాయకులు అర్జున్ రావు, సుక్య,నాగేశ్వరరావు ,షరీఫ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు

**నష్టపోయిన వరి, పత్తి సాగు రైతులు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : పెనుబల్లి మండలంలో భారీ వర్షాలకు వరి, పత్తి రైతులకు నష్టం వాటిల్లింది. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట, పత్తి నీట మునిగి దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు వరి పంట నీట మునిగాయని పల్లపు పంట పొలాలు గండ్లు పడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వరద ప్రవాహంతో వంట పొలాల్లో మట్టి మేట వేసి పంట నాశనం అయిందని రైతులు అంటున్నారు. వరద ప్రవాహానికి పొలం గట్టుకు గండ్లు వేయడంతో కొంత మేరా పంటను కాపాడుకో గలిగామని తెలిపారు. మండల పరిధిలో వరి పంట సుమారు 1000 ఎకరాలు, పత్తి పంట 400 ఎకరాలలో నష్టం వాటిలినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మరళా వర్షాలు కురిస్తే పంట నష్ట తీవ్రత పెరుగుతుందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలతో పంట పెట్టుబడి నష్టం వాటిల్లిందని అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య





కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ : వినియోగదారులకు నాణ్యమైన మందులను అమ్మాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. గురువారం మండలంలోని పలు కార్యక్రమంలో ఆయనతో పాటు టిపిసిసి జనరల్ సెక్రెటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.కొత్త లింగాల క్రాస్ రోడ్డులో మెడికల్ షాపును ప్రారంభించారు. అనంతరం పండితా పురం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి రంగయ్య (85)మృతిచెందారు. వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రంగయ్య మృతి చెందడం కాంగ్రెస్ పార్టీ కి తీరని నష్టమని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారికి మనోధైర్యం కల్పించారు. అలాగే కొత్త లింగాల ఎస్సీ కాలనీలో ఇటీవల మృతి చెందిన హెచ్ రాములు కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఇదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఉండాడి మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, ఎస్.కె పత్తే అహ్మద్, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్ల పూడి రాంబాబు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమేష్ , దేవండ్ల రామకృష్ణ, ఇట్టా శ్రీను, బానోతు నరసింహా నాయక్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, అంబటి అంబర్ పూడి శ్రీనివాస్ బత్తుల ఉపేందర్, ఎం మహేష్, డి వేణు ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, ఎరుకల రమేష్, కాటయ్య, గుండ్ల రమేష్, ఎం ప్రేమ్ కుమార్, ఎరుకల రాములు పాల్గొన్నారు.ద

# వరద బాధితులకు చీరలు, లుంగీలు, టవల్స్ పంపిణీ చేసిన కొల్లి వాణి, నామా పద్మ



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): సి.పి.ఎం పార్టీ ఖమ్మం అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో ఆగ్రహం కాలనీలో నగర ప్రముఖులు కొల్లి వాణి, నామా పద్మ సౌజన్యంతో లక్ష రూపాయలు విలువ చేసే చీరలు, లుంగీలు, టవల్స్ , వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బాధితులను ఆదుకొని ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆకాల వర్షాలు ఫలితంగా ఖమ్మం నగరంలో 10 వేల కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. టివి లు, ఫ్రిజ్ లు, వంట సామాగ్రి తదితర ఫర్నిచర్ వరద తో నాశనం అయ్యాయి అని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం, జిల్లా మంత్రులు కేవలం మాటలకే పరిమితం కాకుండా వెంటనే ప్రతి కుటుంబానికి నగదు, వంట సామాగ్రి, నిత్యావసర వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కే మీరా సాహెబ్, ఎం. ఏ జబ్బర్, ఏ.ఎస్.కూమార్, బి పద్మా, ఎం.పుష్పవతి, నజీం ఉద్దిన్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు

# రిటైర్డ్ టీచర్స్‌ను సన్మానించిన సత్తుపల్లి ఎమ్మెల్యే





**గురుపూజోత్సవం సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.**

సత్తుపల్లి ,సూర్య మేజర్ న్యూస్ : సత్తుపల్లి క్యాంపు కార్యాలయంనందు గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా..రిటైర్డ్ ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులను సత్తుపల్లి నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి, ఎందరో విద్యార్థుల ఉన్నతికి బాటలు వేసిది కేవలం ఉపాధ్యాయులే మాత్రమే అని అలాంటి గౌరవం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే దక్కుతుందని అన్నారు. నేను ఈ స్థితిలో ఉన్నాను అంటే అది కూడా నాకు చదువు చెప్పిన ఉపాధ్యాయుల వలనే అని ఈ గౌరవం కూడా వారికే చెందుతున్నారు. నేను ఎమ్మెల్యే అయ్యాక ఎక్కువగా విద్య మీదనే దృష్టి పెట్టామని అన్నారు. గురుపూజోత్సవం నాడు ఉపాధ్యాయులను సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఈ సంవత్సరం ఆగస్ట్ వరకు నియోజకవర్గ వ్యాప్తంగా .. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులను ఎమ్మెల్యే మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు రిటైర్డ్ ఉపాధ్యాయులు మరియు సత్తుపల్లి ఏయంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు ఏయంసీ చైర్మన్ భాగం నిరజా ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేరుపల్లి కెసిఆర్ కాలనీవాసులకు శాశ్వత పరిష్కారాన్ని చూపండి : ప్రకాష్







**బుగ్గ వాగు పై హై లెవెల్ బిడ్జి ఏర్పాటు చేయాలి..కారేపల్లి టూ మాదారం రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలి.. మండల కార్యదర్శి వై ప్రకాష్**

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్5)మండలం పేరుపల్లి గ్రామం దగ్గర బుగ్గ వాగు వరద వల్ల మునిగిపోయి అయిన కెసిఆర్ డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులను గురువారం పునరావస కేంద్రంలో సందర్శించి వై ప్రకాష్ మాట్లాడుతూ..2015 సంవత్సరం నుండి పేరుపల్లిలో 20 కుటుంబాలు కెసిఆర్ కాలనీలో నివాసముంటున్నారు.ఈ కాలనీ మొత్తం సమీప బుగ్గ వాగు స్మశాన వాటిక ప్రక్కనే నిర్మాణం చేశారు.వర్షాలు కురిసిన ప్రతి సంవత్సరం ఈ వాగు ఉధృతికి వరదలకు కాలనీ మొత్తం మునకకు గురవుతుంది.నాటి నుండి నేటి వరకు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సమస్య వచ్చిన ప్రతిసారి నాటి బీఆర్ఎస్ నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు వచ్చి బాధితులను కంటితుడుపు చర్యగా ఓదార్చడం మీడియాతో అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పడం తప్ప ఇంతవరకు ఏ ప్రభుత్వాలు కూడా శాశ్వత పరిష్కారం చూపలేదని,ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని భవిష్యత్తులో సమస్య తీవ్ర రూపం దాల్చి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకముందే సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే బాధిత 20 కుటుంబాల వారికి వారి సొంత స్థలాలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని,అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలియజేస్తూ అలాగే కాలనీ ప్రక్కనే ఉన్న బుగ్గ వాగు పై అండర్ గ్రౌండ్ బ్రిడ్జి దాదాపు30 సంవత్సరాల క్రితం నిర్మాణం చేశారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని వారు కోరారు.వర్షం వస్తే ఈ బ్రిడ్జి పై నుండి బుగ్గ వాగు వరద మూలంగా దాదాపు15 గ్రామాలకు రాకపోకలు బంద్ అవుతాయని సింగరేణి నుండి మాదారం మైనింగ్ మహబూబాబాద్ వెళ్ళాల్సిన ఆర్టిసి బస్సు కూడా నిలిచిపోతుందని దీని మూలంగా బాధిత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో గుంపెళ్ళగూడెం నక్కల వాగులో వరదల కారణంగా ఇరువురు వ్యక్తులు కొట్టుకుపోయి మరణించాక,ప్రభుత్వం గుర్తించి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేశారు. అలా కాకుండా సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అలాగే సింగరేణి టు మాదారం 12 కిలోమీటర్ల ఏనాడో వేసిన తారు రోడ్డు మరి అధ్వానంగా తయారైందని వర్షానికి నీళ్లు నిలిచి గుంతలు గతుకులు ఏర్పడి ఎదురెదురుగా వాహనాలు వస్తే తొలగిపోలేని పరిస్థితి ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారిందని మాదారం డోలమెట్ సంస్థ కూడా దీనిని పట్టించుకోవడంలేదని వెంటనే కారేపల్లి టు మాదారం రోడ్డు నిర్మాణం చేపట్టాలని పై సమస్యలన్నిటిని తక్షణమే ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదన పరిష్కరించి ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి వై జానకి బైరుమల లక్ష్మయ్య బాధిత నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట కుమార్ ,మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్ఫూర్తి షటిల్ వాకర్స్ అసోసియేషన్ ఎన్ఎస్పి గ్రౌండ్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులను భావి భారత పౌరులుగా వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలకు ఎదగడంలో వారి భవిష్యత్తును తీర్చి దిద్దుటలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని ఎంతో గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్కారం పొందిన పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎనమద్ది వెంకటేశ్వర్లు వైవి, గుడిపూడి శ్రీనివాసరావు, వై శ్రీనివాసరావు మాట్లాడుతూ స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ సమాజంలో అనేకమందికి స్ఫూర్తిని నింపే అనేక మంచి మంచి కార్యక్రమాలు చేపట్టి, అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ బి. భాస్కర్, పి. ముత్తయ్య, సతీష్, అసోసియేషన్ సభ్యులు కిన్నెర లక్ష్మణ్, ఎం హరీష్, సతీష్, లాయర్ వెంకట్, నాగేశ్వరరావు, వలబోయిన వెంకటేశ్వర్లు, సతీష్ ,చిన్న లక్ష్మణ్ ,శుభాన్, వహీద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ సీసీ వేధింపులు తాళలేక డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 5 :** ఖమ్మం జిల్లా కలెక్టర్ సీసీ వేధింపులు తాళలేక అదనపు కలెక్టర్ శ్రీజ వద్ద పని చేసే డ్రైవర్ బాణోత్ హరిసింగ్ గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, చికిత్స చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. హరిసింగ్ స్థానిక సంస్థల కలెక్టర్ వాహనానికి డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అయితే గురువారం కొత్తగా వచ్చిన స్థానిక సంస్థల కలెక్టర్ శ్రీజ బాధ్యతలు తీసుకున్నారు. శ్రీజను తీసుకొచ్చిందుకు డ్యూటీ డ్రైవర్ అయిన హరిసింగ్ ను కాదని వేరే డ్రైవర్ ను పంపడంతో మనస్థాపం చెందిన హరిసింగ్ పురుగుల మందు తాగాడు.అదనపు కలెక్టర్ ను తీసుకువచ్చేందుకు తాను వెళ్తానని చెప్పినా వేరే వ్యక్తిని ఎందుకు వంపాల్సి వచ్చిందని హరిసింగ్ కలెక్టర్ సీసీని నిలదీశాడు. రేపటి నుంచి అదనపు కలెక్టర్ డ్రైవర్ గా యువరాజ్ అనే వ్యక్తి ఉంటాడని సీసీ చెప్పడంతో హరిసింగ్ మనస్థావంతో పురుగుల మందు తాగినట్లు తెలిసింది. తనను కావాలనే వద్దంటున్నాడని, తనకు ఏదైనా జరిగితే సీసీదే బాధ్యత అని హరిసింగ్ అక్కడికి వచ్చిన అధికారులతో అన్నట్లు తెలిసింది. తన భర్తకు ఏదైనా జరిగితే తాను, తన పిల్లలు పురుగుల మందు తాగిచనిపోతామని హరిసింగ్ భార్య కూడా బెదిరించినట్లు తెలిసింది. ఖమ్మం అర్బన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 5 :** కల్లూరు ఓ యువకుడు తెలియని బాధతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పై గురువారం స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం : వివరాలు ఇలా ఉన్నాయి : జూలూరుపాడు మండలం మాచినపేట పెద్ద తండా కు చెందిన బోడే బావాని ప్రకాష్ (23) గత కొంత కాలంగా కల్లూరులో లైఫ్ లైన్ ఇంటర్నెట్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు .స్థానికంగా గల సీ.హెచ్.ఎల్.ఆర్ మండపం పరిధిలో గల ఇదే ఇంటర్నెట్ కార్యాలయ నిర్వహణ కోసం తీసుకున్న గదిలో బుధవారం రాత్రి సుమారుగా 7:30 నిమిషాలకు ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు . ఇదే ఇంటర్నెట్లో పనిచేస్తున్న సహచరుడు టెక్నీషియన్ లాల్ మహమ్మద్ రాత్రి సుమారుగా 7:30 నిమిషాల తర్వాత బావానీ ప్రకాష్ శవమై కనిపించాడు. ఈ మేరకు లాల్ మహమ్మద్ జూలూరుపాడులో నివాసం ఉంటున్న భావానీ తల్లిదండ్రులకు సమాచారం అందించగా స్థానిక పోలీసులకు తండ్రి బోడె రాములు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన కుమారుడు తెలియని బాధతో మనస్థాపనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులకు రాములు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో ఈ సంఘటనపై యువకుని ఆత్మహత్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ సాయంతో పాటు మా సాయం కూడా...!

**ఖమ్మం రూరల్ సూర్య (మేజర్ న్యూస్)-:** పాలేరు నియోజకవర్గంలోని వరద ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పొంగులేటి స్వరాజ్యం – రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున తమ వంతు సాయం కూడా అందించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, జలగం నగర్, పెద్దతండా, కె.బి.ఆర్ నగర్, అభయటౌన్ షిప్, దానవాయిగూడెం, రామన్నపేట తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న వరద సహాయక చర్యలను ద్విచక్రవాహనం పై కలియతిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ముంపు బాధితులకు శుక్రవారం సాయంత్రం కల్లా రూ.10వేల వారి అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఇంటికి వరద సాయం అందజేస్తామని బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కట్టు బట్టలతో సహా అనేక కుటుంబాలు నష్టపోయాయన్నారు. మహిళలకు రెండు చీరలు, పురుషులకు రెండు లుంగీలతో పాటు రెండు టీ షార్ట్ లను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పొంగులేటి ట్రస్ట్ సాయం



**పంపిణీ సిద్ధమవుతున్న నిత్యావసరాలు, వస్త్రాలు**

**శుక్రవారం నుంచి బాధితులకు అందజేత**

**ఇప్పటికే గత నాలుగు రోజులుగా ట్రస్ట్ తరుపున ఆహారపానీయాల పంపిణీ**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)-:** పాలేరు నియోజకవర్గ ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు తన వంతు సాయం కూడా అందించాలనే సద్దుదేశ్యంతో తన తల్లిదండ్రుల పేరిట నెలకొల్పిన పొంగులేటి స్వరాజ్యం- రాఘవ రెడ్డి ట్రస్ట్ తరుపున సాయం చేయాలని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే పాలేరు నియోజకవర్గంలో ముంపు బాధితులకు గత నాలుగు రోజులుగా ఆహార పానీయాలను ఉదయం, సాయంత్రం పంపిణీ చేస్తున్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి బాధిత కుంటుబాలకు బియ్యం, పప్పు, నూనె, కారం, చింతపండు, ఉల్లిగడ్డలు ఇలా పది రోజులకు సరిపడా నిత్యావసరాలతో పాటు మహిళలకు చీరలు, పురుషులకు లుంగీలు, టీ షర్ట్ లతో పాటు కండువాలు, బెడ్ షీట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ముంపుకు గురైన అన్ని కుటుంబాలకు ఈ సాయం అందేలా ప్రణాళిక రూపొందించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో పాటు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి వీటిని పంపిణీ చేయనున్నారు.

## మున్నేరు వరద బాధితులకు శ్రీ చైతన్య స్కూల్ సహాయ కార్యక్రమం



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)-:** మున్నేరు ప్రాంతంలో ఇటీవల జరిగిన వరదలకు స్పందనగా, శ్రీ చైతన్య స్కూల్ బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సామగ్రిని పంపిణీ చేసింది. ఈ సహాయ కార్యక్రమంలో ఆహారం, దుస్తులు, మరియు నిత్యావసరాలైన సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది బాధితులకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కఠిన పరిస్థితుల్లో శ్రీ చైతన్య స్కూల్ చేసిన ఈ సహాయ చర్యలు బాధితులకి ఆశ మరియు మద్దతు అందించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## మున్నేరు వరద బాధిత డివిజన్లలో యుద్ధ ప్రాతిపదికన మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది తో శానిటైజింగ్ చేపిస్తూ వరద బాధితులకు నిత్యవసర సరుకులు అధికార యంత్రాంగంతో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్ 05 :**మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో సాధారణ పరిస్థితి తీసుకొచ్చేందుకు అధికారులు,మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తూ సహాయ చర్యలను ముమ్మరం చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి, సాయినగర్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ, ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డ, మంచికంటినగర్, జలగంనగర్, వెంకటేశ్వర నగర్ మున్నేరు వరద ప్రదేశాలలో కొనసాగుతున్న సహాయక పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. వర్షం బీభత్సం కు కూలిన ఇళ్లు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు, బురదమైన కాలనీలలో కూడా అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ నష్టం అంచనాను కలెక్టర్ గమనించారు. కాలనీలలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు కలెక్టర్ పంపిణీ చేశారు. గత రెండు రోజులుగా అధికారులతోపాటు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో వరద బాధితులకు అందిస్తున్న సేవా కార్యక్రమాలలో పాల్గొన్ని పండ్లు అందించారు. ప్రజలతో మాట్లాడుతూ .. వరద ప్రాంతాలు పూర్వ పరిస్థితిని తెచ్చేందుకు వివిధ ప్రాంతాల నుంచి పంచాయతీ ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. వరద ప్రభావం లేని వేర్వేరు గ్రామాల నుంచి రప్పించిన పారిశుధ్య సిబ్బంది కూడా సహాయక పనులలో పాల్గొంటున్నారని తెలిపారు. బయటి ప్రాంతాల నుంచి రప్పించిన వారికి కూడా రిలీఫ్ క్యాంపుల్లోనే వసతి, భోజన సౌకర్యాలనూ ఏర్పాటుచేశామని చెప్పారు. ఒకవైపు వర్షం అప్పుడప్పుడు పడుతున్న పారిశుధ్య కార్మికులు తమ విధుల్లో నిమగ్నమయ్యారు. డోజర్ల ద్వారా రోడ్లపై పేరుకుపోయిన బురదను శుభ్రపరచడం, ట్యాంకర్ల ద్వారా నీళ్లు జల్లడం, అంటువ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్ పౌడర్, దోమల ప్రభావం లేకుండా ఫాగింగ్ లాంటి చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ వివరించారు. ఇంతకుముందెన్నాడూ ఈ స్థాయిలో వర్షం పడలేదని. మున్నేరు వరదలతో ఉపశమనం కలుగుతున్న ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. బొక్కలగడ్డ, మంచికంటినగర్ నందు జరుగుతున్న విద్యుత్ మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు.

# మరమ్మతులు వద్దు.. నూతన భవనాలకు అంచనాలు సిద్ధం చేయండి





**ఆర్టీసీ కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళతా**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ఆర్టీసీ బస్టాండు భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, దీన్ని మరమ్మత్తులు చేయడంవల్ల సమస్య పునరావృతం అయ్యేపరిస్థితులు నెలకొంటాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండును అయన సందర్శించారు. శిథిలావస్థకు చేరిన భవన సముదాయంపై ఆందోళన వ్యక్తం చేశారు. అందుతున్న సేవలు, బస్టాండు ఆవరణలో సౌకర్యాలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ 50 ఏండ్లక్రితం నిర్మించిన నిర్మాణం కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. తాత్కాలిక మరమ్మత్తులతో నిధులు వృధాకావడం మినహా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. అక్కడి నుంచే ఆర్టీసీ సీఈ, ఈఈతో ఫోన్లో మాట్లాడి నూతన భవనాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంతో, ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి నూతన భవనాల నిర్మాణంకోసం వత్తిడి తెస్తానని తెలిపారు. బస్టాండు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. బ్రీత్ ఎనలైజర్ మిషన్ల లోపాలవల్ల సిబ్బంది ఇబ్బందులకు గురి అవుతున్నారని, దీన్ని తక్షణ రద్దు చేయాలనీ, కార్మికులను క్రమబద్ధీకరించి, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సర్వీసులను పెంచాలని తదితర అంశాలపై ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. సర్వీసులను పెంచాలని, గతంలో రద్దైన హైదరాబాద్ సర్వీసులను పునరుద్ధరించాలని, కొత్తగూడెం డిపోకు మంజూరై ఇతర ప్రాంతాలకు మళ్లించిన లహరి, కొత్త డీలక్స్ బస్సులను, డిప్యూటేషన్ పై పంపిన సిబ్బందిని తిరిగి రప్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఆర్ఎం సరిరాం, డిఎమ్ దేవేందర్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, సిపిఐ నాయకులు మాచర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని సమాజాన్ని సన్మార్గంలో నడిపించే ఉపాధ్యాయుడి పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య, ఏపీఆర్ ప్రిన్సిపాల్ పురుషోత్తం, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పార్వతమ్మ, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్ శ్రావణ సంధ్య, సిపిఎస్ హెచ్ఎం రమేష్, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి సత్యనారాయణ, వివేకవర్ధిని కాలేజీ అధ్యాపకులు సుందర్, వాసవి క్లబ్ సభ్యులు గౌరిశెట్టి సత్యనారాయణ, మానాల ప్రభాకర్, మానాల శ్రావణ్, తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, శ్రీరంగం శ్రీనివాస్, అయిత శ్రీశైలం ,నాగమల్లయ్య, పూజిత్, తాటికొండ వీరన్న , భరత్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనిషి జీవన గమనాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడే

**లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ సాయి సూర్య**

**లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** తల్లితండ్రులు మనిషికి జన్మనిస్తే ఉపాధ్యాయులు అక్షరాలు దిద్దించి ఉత్తమ జీవితాన్ని అందిస్తారని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించి సాయి సూర్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. మనిషి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ఆ స్థానం గురువుదైనని అటువంటి గురువుని జీవించినంత కాలం గుర్తుపెట్టుకోవాలని అయన స్పష్టం చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు నేడు సమాజంలో పాఠశాలల ఉపాధ్యాయులుగా కళాశాల లెక్చరర్ గా విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఉన్నత స్థానంలో నిలిచారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కనీస వసతులు కూడా లేని రోజుల్లో తన తాత మాగంటి సూర్యం ఈ ప్రాంతంలో విద్యాసంస్థలను నెలకొల్పి ఎంతో మంది ఉపాధ్యాయులకి చేయూతని అందించారని తద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో మాగంటి సూర్యం విజయం సాధించారని స్పష్టం చేశారు. పాఠాలు బోధించే ఉపాధ్యాయులను



గౌరవించడం ప్రేమించడం ప్రతి విద్యార్థిలో ఉండవలసిన అతి ముఖ్య లక్షణమని ఉపాధ్యాయుని గౌరవించే విద్యార్థులే ఉన్నత శిఖరాలను అవరోధిస్తారని ఈ సందర్భంగా తెలియజేసారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టిప్పర్ డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు పెంచాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ ప్రోగ్రెస్ యు ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి బ్రాంచ్ కమిటీ సమావేశం జాటోత్ రవీందర్ అధ్యక్షత టేకులపల్లి సేవాలాల్ గుడి ఆవరణలో గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ టిప్పర్ డ్రైవర్ల క్లీనర్ల వేతనాలు పెంచాలని గత 9 నెలల క్రితం డిమాండ్ నోటీసు ఇవ్వటం జరిగిందని కానీ నేటి వరకు వేతనాల ఒప్పందానికి టిప్పర్ ఓనర్లు ముందుకు రాకపోవడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా టిప్పర్ల డ్రైవర్ల క్లీనర్ల వేతనాలు పెంచాలని కోరారు. లేనిపక్షంలో తమ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు జరుపుల సుందర్, యూనియన్ నాయకులు జి మదర్, జాటోత్ రవీందర్, అజ్మీరా భాస్కర్, బానోత్ రఘు, తేజావత్ గణేష్, భానోత్ అశోక్, బానోత్ రమేష్, అజ్మీర విక్రం తదితరులు పాల్గొన్నారు.

# ఏసు కరుణ సువార్త మందిరంచే రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అవర్చుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాం ప్రసాద్, ఆర్ ఎం ఓ డాక్టర్ సోమ రాజు దొర అన్నారు. సీజనల్ వ్యాధులు, జ్వరాలతో పాల్వంచ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 100 మంది రోగులకు పాల్వంచ బాపూజీ నగర్ కు చెందిన యేసు కరుణ సువార్త మందిరం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్లు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రోగులు సహకారం అందించడం పట్ల అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సేవా తత్పరత ప్రేమ కరుణ తోటివారిపట్ల సహాయ గుణం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ప్రభుదాస్, అడవికట్ల సురేష్, కొండ్లె రవి, పాస్టర్ సురేష్, కిరణ్,హవిజయ్,హకొటయ్య మధు, శ్రీను , బబ్లు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో పర్యటించిన అటవీ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ కత్తుల తరుణ్

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ కత్తుల తరుణ్ గురువారం సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియాలో పర్యటించారు. ఇల్లందు ఏరియాలో త్వరలో ప్రారంభం కానున్న నూతన జే కే ఉపరితల గని పర్యావరణ అనుమతులకోసం యజమాన్యం పెట్టుకున్న అర్జీని పరిశీలించడానికి ఆయన వచ్చినట్లు ఏరియా జి.యం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు గెస్ట్ హౌస్ నందు మొక్కను నాటిన అనంతరం నూతన జేకే ఉపరితల గనికి సంబంధించినటువంటి రేమిడేషన్ పనులు సిసి రోడ్స్, మినరల్ వాటర్ ప్లాంట్, కమ్యూనిటీ హాల్, తదితర పనులను పరిశీలించారు. తరువాత జెకె ఉపరితల గనిని వ్యూ పాయింట్ నుండి గని లోని పని స్థలాలను సందర్శించి, అక్కడినుండి జెకె ఉపరితల గని డంప్ యార్డ్ పై సింగరేణి సంస్థ ఏర్పాటుచేసిన ప్లాంటేషన్ ను పరిశీలించారు. అదే విధంగా జేకే5 ఉపరితల గనికు సంభందించిన నీటి ఇంకుడు గుంత,ఆయిల్ , గ్రీస్ ట్రాప్, ఎయిర్ క్వాలిటీ మానిటర్ సిస్టంను పరిశీలించి వాటి వివరాలను సంభందిత వారిని అడిగి తెలుసుకున్నారు. తదుపరి వారు నూతన



జే కే ఉపరితల గని పర్యావరణానికి సంబంధించిన అనుమతులపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, జనరల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ అయిత మనోహర్, ఎస్ ఓటు జిఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ కృష్ణ మోహన్, మేనేజర్ పూర్ణ చందర్, ఏరియా పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, ఇతర కార్పొరేట్, ఏరియా అధికారులు పాల్గొన్నారు.

# గురువే ప్రత్యక్ష దైవం: మాజీ ఎంపిపి జల్లిపల్లి



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)–** గురువే ప్రత్యక్ష దైవం అని మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం వఅశ్వారావుపేటలోని స్థానిక జవహర్ స్కూల్, సూర్య విద్యాలయం, గౌతమి స్కూల్, వినాయకపురం లోని లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శ్రీరామమూర్తి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు ఎదుటి వ్యక్తిని ఎలా గౌరవించాలి తల్లిదండ్రులను పెద్దలను ఎలా గౌరవించాలి అనేది పిల్లలకి నేర్పే మొదటి వ్యక్తి ఉపాధ్యాయుడే అని గురువు అంటే దేవుడితో సమానం అని అటువంటి గురువులను పూజించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాష్ రావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, తాడేపల్లి రవి, అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, బండారి చంద్ర శేఖర్ ,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** నియోజకవర్గ ప్రజల ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పంచాయతీల్లో పర్యటించిన జారె నేరుగా లబ్దిదారులకు ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన 2వ విడత కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. మండలంలోని మద్దికొండ పంచాయతీలో పర్యటించిన ఆయన కుంజా సరోజినికి, నారం సుశీలకు మంజూరి కాబడిన చెక్కులను నేరుగా వారి ఇళ్ళకు వెళ్ళి అందించారు. ఈ క్రయంలో వారి యోగక్షేమాలను జారె తెలుసుకున్నారు. అదే గ్రామంలో కె వెంకటేశ్వరరావుకి సిఎంఆర్ఎప్ చెక్ అందించి ప్రస్తుత ఆయన ఆరోగ్య పరిస్తితిని తెలుసుకున్నారు. అక్కడ నుండి నారంవారిగూడెం కాలనీలో చెక్కులు పంపిణీ అందజేశారు. అక్కడ పర్యటించిన ఆయన మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పలువురు రేషన్ కార్డు కావాలని కోరగా ప్రభుత్వం అర్హులను గుర్తించి త్వరలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. తన ఐదేళ్ళ పదవీ కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి, అర్హులైన పేదలకు లబ్ది చేకూర్చడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. అనంతరం పేరాయిగూడెం పంచాయతీలో ఇటీవల పామాయిల్ కర్మాగారంలో ప్రమాదానికి గురై ఒకచేయి పూర్తిగా కట్ అయిన తగరం వెంకటేశ్వరావును జారె పరామర్శించారు. అక్కడ నుండి అనారోగ్య సమస్యతో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయుడు కోట శ్రీనివాసరావును జారె పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం స్థానిక క్యాంప్ కార్యాలయంలో పలువురికి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ కృష్ణప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి భారతి,దుర్గ,నాయకులు ప్రమోద్,రాంబాబు,హరి, పాల్గొన్నారు.



# పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు






**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటరులో గల త్రివేణి పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్, కిడ్స్ ఇంచార్జ్ జి.కవిత డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలాంకరణ చేసి ఘనంగా మననం చేసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులతో స్వయం పాలనా దినోత్సవాన్ని జరిపి చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేసారు. పాఠశాలలోని ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు సత్కారాలు చేసారు . సమాజంలో గురువుజ్ఞానం ఉందని, విద్యార్థులకు చదువు గొప్పదని, జ్ఞాన విషయాలను బోధించే గురువులకు ప్రతిక్షణం గౌరవం ఇవ్వాలని చక్కగా వివరించారు.అనంతరం డైరెక్టర్ పాఠశాల జి.వీరేంద్రచౌదరి, సిఆర్ఓ కె. మురళీకృష్ణ, పాఠశాలలోని ఉపాధ్యాయులు అందరికి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సహోద్యోగులు ఉన్నారు.

# పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా పసుమర్తి రాము ఎన్నిక

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా పసుమర్తి రాము(గోల్డ్ రాము) , కార్యదర్శి గా గుగులోతు లింబా నాయక్ లను ఎంపిక చేయడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, చింతలచెరువు శ్రీనివాస్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, చిలుకూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గడిదేశి వెంకటేశ్వర్లు, భీమాల్ జైన్ కుమార్, వింజమూరి మురళీకృష్ణమాచార్యులు, కటికల రంజిత్ కుమార్, గంధం నాగేంద్రప్రసాద్ ఎంపిక చేసారు. అదేవిధంగా సహ కార్యదర్శులుగా కొమ్ము నరేష్, శ్రీరామోజు మధుసూదన చారి , భూక్యా రవి నాయక్ , కొండి ప్రభాకర్, కోశాధికారిగా రాపాక రమేష్, సహ కోశాధికారిగా నూకల సతీష్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా రామగిరి ప్రసాద్, కో-కన్వీనర్ గా నిమ్మల వరుణ్, ఆహ్వాన కమిటీ కన్వీనర్‌గా అలవాల సందీప్ , కో కన్వీనర్‌గా తాటికొండ కళ్యాణ్ , వ్యవస్థ ప్రముఖ్ గా చింతలపూడి రమేష్ ఎంపిక చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసుమర్తి రాము గణేష్ మండప నిర్వాహకులకు కొన్ని సూచనలు చేయడం జరిగింది, అన్నీ మండపాలకు ప్రభుత్వం ఉచిత కరెంటు ఇస్తుంది కానీ మనం ఆన్ లైన్ చేసుకోని అధికారులకు సమాచారం ఇవ్వాలనీ, మండపాల వద్ద శుభ్రత పాటించాలనీ, మండపాల వద్ద భక్తి పాటలు మాత్రమే పెట్టాలనీ, విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలనీ, మండపాల వద్ద రాత్రి పూట



కనీసం ఇద్దరు కార్యకర్తలు ఉండాలనీ,ఘర్షణ లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, నిమజ్జనం రోజు క్రమశిక్షణతో శుభా యాత్ర లు నిర్వహించుకోవాలని సూచించడం జరిగింది.

# అశ్వాపురం మండలంలో ఏజెన్సీ ముంపు ప్రాంతంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన







## లోతు వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన కుటుంబాలను పరామర్శ.

## అధైర్య పడకండి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు.

**అశ్వాపురం సూర్య(మేజర్‌న్యూస్)–** మండలంలో ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో గురువారం గొందుగూడెం,ఎలకలగూడెం,కొత్తూరు, పాత గొందిగూడెం, భీమవరం, రామవరం, ఒడ్డు వారి గుంపు, వెంకటాపురం, గ్రామపంచాయతీలో ముంపు గ్రామాలలో పినపాక ఎమ్మెల్యే పాయం గురువారం పర్యటించారు. ఎలకలగూడెం గొందుగూడెం సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న ఇసుక వాగు వంతెనను సందర్శించిన పెండింగ్ లో ఉన్న బ్రిడ్జిలను తక్షణమే నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభిస్తానని తెలియజేశారు. తదుపరి వరద బాధితులు, ముంపు గ్రామస్తులతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. వరద బాధితులు ఎవరు కూడా అధైర్య పడవద్దని వ్యవసాయం, ఇల్లు కోల్పోయిన వారికి, ప్రభుత్వం తరఫున తగిన నష్టపరిహారం అందజేస్తామని తెలియజేశారు. ప్రభుత్వం అందజేసే ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందజేసే విధంగా కృషి చేస్తామని, ప్రతి వాడకు సిసి రోడ్లు వేస్తామని, తెలియజేశారు. అనంతరం ఇసుకవాకు ప్రత్యేక నిర్మాణం లో ఉన్నటువంటి ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం రామవరం భీమవరం ప్రాంతాలలో పర్యటించి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను తెలుసుకొని అధికారులతో చరవాణిలో మాట్లాడారు. వెంకటాపురం గ్రామంలో ఇటీవల వరదల కారణంగా వాగులో కొట్టుకుపోయిన ఆదెమ్మ ,నీలమయ్య, కుటుంబాలను పరమర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా, తుమ్మలచెరువు, మరి మల్లెలమడుగు గ్రామంలో నీటి మునిగిన ప్రాంతాలను పరిశీలించి స్థానిక ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, అయినా గాని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని నిరుపేదలకు అందే విధంగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. మరో మూడు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే గాని బయటికి రాకూడదని ఈ పర్యటనలో అన్ని శాఖల అధికారులు, నెల్లిపాక సహకార సంఘ అధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణంపై రేగ కాంతారావు విమర్శలు మానుకోవాలి

## మాజీ ఎంపీటీసీ కమటం నరేష్





**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక శాసనసభ్యులు పాయం కమిషన్ల కోసం కక్కుర్తి పడడం వలన ఇసుక వాగు పనులు ఆగిపోయాయని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు విమర్శించడం సరైన కాదని మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ అన్నారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన పనులు కేవలం ఆనాడు ఎమ్మెల్యే, ఆయన అనుచర గణం కాంట్రాక్టుల వద్ద అధిక మొత్తంలో డబ్బులను డిమాండ్ చేయటం వల్లనే, పనులు ఆగిపోయాయని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొందిగూడెం గ్రామం వద్ద ఉన్న ఇసుక వాగు బ్రిడ్జిపై కమీషన్లకు కక్కుర్తి పడి ముడుపులు అందించనికాంట్రాక్టర్ లను బెదిరించి బిల్లులు కూడా ఇవ్వకనే ఇసుక వాగు కాంట్రాక్టర్ మధ్యలో వెళ్ళిపోయాడన్నారు. కాంట్రాక్టర్లను బెదిరించే ఆ సంస్కృతి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు దే అనే విషయం అందరికీ తెలిసిందేన్నారు. ఆ సంస్కృతి మీది కాబట్టే ప్రజలు ఎవరికి పట్టం కట్టారో అర్థమవుతుందని, గతంలోమీ అసమర్థత, అవినీతి, పరిపాలన వల్లే ,నియోజకవర్గ ప్రజలు ఎన్నడూ లేని విధంగా 35000 మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నిస్వార్థపరుడు పేదల పెన్నిధి అయిన పాయం వెంకటేశ్వర్లుని భారీ మెజార్టీతో గెలవడం మర్చిపోయారా! లేదా మీరు ఓడిపోయామనే దిగ్భ్రాంతి నుంచి నుంచి బయటికి రాలేదా.!!విమర్శలు చేసేటప్పుడు గతాన్ని గుర్తు పెట్టుకొని విమర్శలు చేస్తే బాగుంటుందనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వత నరేష్ గొంది గూడెం యువజన నాయకులు గొందిగూడెం ,పాయం రాజేష్,చాప ప్రవీణ్ ,తెల్లం బాపనయ్య, సోయం ప్రసాద్, పోడియం మహేంద్ర ,పునేం మనోజ్,సనప బాలరాజు,కోర్సు నరేష్,కొమరం జమిందార్ పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రధానోపాధ్యాయులకు ప్రశంసా పత్రం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఉండేటి ఆనంద్ కుమార్ కు ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికయ్యారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆయనకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేసి, సెలవా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపుజోత్సవ వేడుకలు

## గురువులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశానికి చెందిన పండితుడు, రాజకీయవేత్త, తత్వవేత్తగా పేరు గడిచారని,తన బాల్యంలో పేదరికం నుంచి కష్టపడి చదివి వివిధ విశ్వవిద్యాలయాలకు ప్రొఫెసర్గా సేవలందించారని పేర్కొన్నారు. భారతదేశానికి 1952లో మొదటి ఉపరాష్ట్రపతిగా అనంతరం 1962లో రెండవ రాష్ట్రపతిగా అత్యున్నత పదవి చేపట్టి దేశ ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన వ్యక్తిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిలిచారన్నారు. ఆయన పుట్టిన తేదీనే ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకొవడం సంతోషకర విషయమన్నారు. అలాగే విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని అత్యున్నత స్థానానికి ఎదగడానికి కృషిచేసి గొప్ప పేరు ప్రఖ్యాతులను సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల లోని ఉపాధ్యాయులు,విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా గురువారం వివిధ పాఠశాలలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయుల వేషధారణలో పాటలు బోధించారు. అనంతరం మండల పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీను ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు కే శాంతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను పట్టు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు జోగ రాంబాబు, యు టి ఎస్ జిల్లా నాయకులు హతిరాం, మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బాబూలాల్ మాట్లాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం వస్తుందని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని, ఆయన ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలకు గాను రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి పదవులు వరించాయని కొనియాడారు. దేశ భవిష్యత్తును మార్చగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉన్నదని అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో పనిచేయడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. విద్యార్థుల ను బోధనలతో చక్కటి క్రమశిక్షణతో మలచగల శక్తి ఒక ఉపాధ్యాయుకే ఉన్నదని దేశంలో ఐఏఎస్, ఐపీఎస్ ల తోపాటు అనేకమంది ఉత్తమ హోదాలో ఉన్నారంటే వారి వెనకాల ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు. కేజీబీవీ ఎస్ ఓ పద్మ పి సమ్మక్క, రాంబాబు, లక్ష్మణ్, బాబూలాల్, ఈశ్వరి, లక్ష్మీనారాయణ, వీరన్న, నరసింహారావు, సుజాత. తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న ఛలో హైదరాబాద్ విద్యార్థి మహా గర్జన ను జయప్రదం చేయండి

## ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్




**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈనెల 10న చలో హైదరాబాద్ విద్యార్థి మహా గర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమీనార్ నిర్వహించారు. ఈసందర్భంగా రామ్ చరణ్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభమై 3 నెలలు గడిచిపోయిన తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకూ విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. గత 4 సంవత్సరాలుగా రూ 8000 కోట్లకు పైగా స్కాలర్షిప్, ఫీజ్ రియాంబర్స్మెంట్ విద్యార్థులకు అందడంలేదన్నారు. ప్రభుత్వ వసతి గృహలలో చాలీచాలని మెస్ ఛార్జిలతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. వసతి గృహలలో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచలన్నారు. సంక్షేమ వసతి గృహల్లో వర్షానికి కురుస్తున్న భవనాలకు మరమ్మత్తులు, భావనాలు లేని చోట సొంత భవనాలు నిర్మించాలన్నారు. సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో పార్ట్ ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులుగా తెస్తామని 6000 మంది ఉన్న అధ్యాపకులను రాత్రికి రాత్రే తొలగించడం చాలా దారుణమైనా చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాని వెనక్కి తీసుకోవాల్లన్నారు. అన్నిచోట్ల రెగ్యులర్ ఏంఇఓ లను, డిఇఓ లను నియమించాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ భాగస్వామ్యమై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అజిత్, ఎండీ సోయాల్, కే స్వాతి, ఉదయ్, మహేష్, వర్షిణి, శృతి, సోనీ, రేణుక సునందిని, బాలాజీ,రంజిత్ కుమార్,బన్ని, కార్తీక్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపును సందర్శించిన మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతా లక్ష్మీ



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు న్యూ గొల్లగూడెంలో వార్డు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హెల్త్ క్యాంపును కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి హాజరైయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చుట్టుపక్కల ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా మనల్ని మనమే కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనురాధ, ఆశ వర్కర్ ప్రశాంతి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఆ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేదీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా స్కూల్ లలోఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.సర్వేపల్లి రాధాకృష్ణ 1962 నుండి1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త అని ఆయన గొప్పతనం గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్ కే కాసిం పాషా, చందన్ కౌసల్య, మాజీ వార్డ్ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 6వార్డులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6వార్డు లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేదీ నాడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా స్కూల్ లలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ 1962 నుండి1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త అని కొనియాడారు.అనంతరం వార్డు అంగన్వాడి స్కూల్ లో చిన్నపిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మించండి ప్రభో.. జూనియర్ కళాశాల విద్యార్థుల మొర



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-** సుమారు 200 మంది విద్యార్థులు చదువుకునే మండలంలోని సోములగూడెం లో గల ప్రభుత్వ జూనియర్, ఒకే షనల్ కళాశాలకు రహదారి సమ స్య శాపంగా మారింది. స్థానిక భ ద్రాచలం జాతీయ రహదారి పక్కనే కూతవేటు దూరంలో ఉం డే ఈ కళాశాలకు వెళ్లాలంటే కనీసం ఐదు నిమిషాలు నడవాల్సి ఉంటుంది. ఈ నడక మార్గం అత్యం త దుర్భరంగా ఉండటంతో విద్యార్థిని విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు. వర్షాకాలంలో వీరి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అధికారులు ఇప్పటి కైనా తమకు రహదారి సమస్య తీర్చాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.

## రుణమాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీకి సంబంధించి తలెత్తిన సాంకేతిక సమస్యల పరిష్కారం కొరకు రైతుల నుంచి మండల వ్యవసాయ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. గురువారం మండలంలోని కరివారిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి దీపక్ ఆనంద్ తమ సిబ్బందితో కలిసి రైతుల నుంచి వినతులను స్వీకరించారు.రుణమాఫీ జరగని రైతుల నుంచి అర్జీలను స్వీకరిస్తూ,పంట రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు.ఆన్లైన్లో రైతు భరోసా యాప్ లో నమోదు చేసే కార్యక్రమాన్ని కొత్తగూడెం వ్యవసాయ శాఖ సంచాలకులు (ఏడిఏ) యు నరసింహారావు పర్యవేక్షిస్తున్నారు. వ్యవసాయ సంచాలకులకు గ్రామంలోని రైతులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఎలాంటి షరతులు విధించకుండా రుణమాఫీ ని అమలు చేయాలని, పహాని నకల్ పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులను అర్హులుగా గుర్తించాలని అధికారులకు వినతిపత్రం అందించారు. మండల ఏఈఓ లు ఎంఏ గౌస్, గోపికృష్ణ, లావణ్య,విజయభాను రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కరివారిగూడెం రైతులు వడ్డే వెంకటనారాయణ, భీమారావు, దారావత్ లక్ష్మీనారాయణ, గుగులోతు కోట్యా, తోట శ్రీనివాసరావు, బోడ బాబులాల్, గుగులోతు రాంబాబు, గుగులోతు అనిల్, బోడ భాస్కర్,వడ్డే నరసింహారావు, ఈర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న ప్రభుత్వ వైద్యశాల తడుస్తున్న రోగులు





**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-** ఐదు కోట్ల రూ పాయల వ్యయంతో పదేళ్ల క్రితం నిర్మించిన పాల్వంచలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అప్పుడే కురుస్తోంది. గడచిన వారం రోజు లుగా ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలు మూలంగా స్లాబ్ నుంచి నీరు కిందకు కారుతుండడంతో రోగులు తడుచుకుంటూనే వైద్య శాలలోకి వెళ్లాల్సి వస్తోంది. రోజు కు కనీసం 700 మంది పేషెంట్లు, 100 మంది ఇన్ పేషెంట్లు ఉండే ఈ వైద్యశాల 50 పడకలతో ఉంది. అయితే పరిధికి మించి రోగు లు వస్తుండడంతో ఈ వైద్యశా లను రెండు కోట్లతో అభివృద్ధి చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు యోచిస్తున్నారు. ఇటీవల రూ 80 లక్షలు విడుదల చేయించారు. కనీసం వంద పడకల వైద్యశాలగా మా ర్చాలని భావిస్తున్న తరుణంలో వైద్యశాల కురుస్తూ రోగులను ఇబ్బందులు పాలు చేస్తుంది. భవిష్యత్తులో ఈ వైద్యశాలను విస్తరించాలని అనుకుంటున్న క్రమంలో ఇప్పటికిప్పుడే మర మ్మత్తులు చేయిస్తే తప్ప దీనికి భవిష్యత్తు ఉండదని ఇంజనీర్లు సూచిస్తున్నారు. వైద్యశాఖ అధి కారులు తక్షణమే స్పందించి ఈ వైద్యశాలకు మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది.

## భారత్ స్కూల్లో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి జయంతి వేడుకలు



**ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పట్టణంలోని సుభాష్ నగర్ గ్రామపంచాయతీలో గల భారత్ స్కూల్లో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భారత్ స్కూల్ విద్యార్థులు ఆ స్కూల్ కరస్పాండెంట్ హెడ్మాస్టర్ అయిన బండారి మోహన్రావుకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడు ఆచార్యుడై తన విజ్ఞానంతో విదేశాలలో గౌరవింపబడటం సత్కరింపబడటం మన దేశం ప్రతిష్టలను ఇనుమడింప చేసిందన్నారు. తన ఉపన్యాసాలతోదేశ విదేశాలలో ఒక గుర్తింపును తీసుకొచ్చారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి భారతదేశం లాంటి గొప్ప ప్రజాస్వామ్య దేశానికి మొదటి ఉపరాష్ట్రపతి గాను రెండో రాష్ట్రపతిగాను ఎన్నుకోబడటం ఉపాధ్యాయులందరికీ గర్వకారణం అన్నారు. ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవ జరుపుకోవటం ఉపాధ్యాయులందరికీ ఆనందించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి జీవిత చరిత్ర తెలుసుకొని ఆయన స్థాయిని చేరుకునేందుకు కృషి చేయాలన్నారు.

## మాజీ ఎంపీటీసీ కన్నమ్మ భౌతికాయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ కొండ్రు కన్నమ్మ భౌతికకాయాన్ని గురువారం అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ క్రమంలోనే కన్నమ్మ ఎంపీటీసీగా పనిచేసి ప్రజలకు అందించిన సేవలను మాజీ ఎమ్మెల్యే మెచ్చా గుర్తు చేసుకున్నారు. కుటుంబానికి రాజకీయపరంగా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా తో పాటు మల్కారం మాజీ సర్పంచ్ కునుసోతు రూప్ సింగ్, మండల నాయకులు గుత్తా రాజా , తాటి అశోక్, ధనరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట నుండి ఖమ్మం వరద బాధితులకు సరకులు పంపే వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు






**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం మున్నేరు వరద బాధితులకు తన వంతు బాధ్యతగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నిత్యవసర సరుకుల తో వాహనాన్ని ఖమ్మం పంపించారు. ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతూ, ఖమ్మం లో వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లిందని,సిద్దిపేట నుండి ఉడుత భక్తిగా సహాయం చేస్తున్నామన్నా రు.మానవ సేవయే మాధవ సేవ అని అందురూ ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేయాలన్నారు.సహాయం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింద ని,రాష్ట్రంలో ప్రజా పాలనా కాదు రాక్షస పాలన నడుస్తుందని విమర్శించారు.ముందుగా ప్రభుత్వం మేలుకుంటే మరింత ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండేదని, బిఆర్ఎస్ ఎంఎల్ఏ, లు ఎంపీలు,ఎమ్మెల్సీల నెల వేతనం వరద బాధితులకు అందిస్తున్నామన్నారు.మా తరహాలో బీజేపీ మిగతా పార్టీల నాయకులు సహాయం చేయడానికి ముందుకు రావాలన్నారు.మేము సహాయం చేయడానికి ఖమ్మం వెళ్తే మాపై దాడి చేసి కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. అక్కడి ప్రజలు ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు.సీ.ఎం తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని అన్నారు. మాకు వస్తున్న స్పందన ను చూసి ఓర్వలేకనే దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు అన్నం, నీళు ఇవ్వలేక పోయారు. ఇండ్లు నీళ్లలో మునిగి పోయిన వారికి రెండు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# అకాల వర్షానికి నష్టపోయిన మత్స్యకారులను ఆదుకోండి సారూ



రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల ఖమ్మం జిల్లా మత్స్య పరిశ్రమ తీవ్రంగా నష్టపోయిందీ జిల్లాలోని కల్లూరు మండలం తీవ్రంగా నష్టపోవడం జరిగిందని మండలంలోని చెరువులలో 200 పై బడి టన్నులు నష్టపోవడం జరిగింది. సహకార సంఘాల సభ్యుల అభ్యర్థన మేరకు ఖమ్మం జిల్లా మత్స్య సహకార సంఘాల జిల్లా అడహాక్ కమిటీ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు , సత్తుపల్లి నియోజకవర్గ పరిశీలకులు వెంకటేశ్వరరావు ,మాజీ జిల్లా డైరెక్టర్ లింగాల నారాయణ, మాజీ జిల్లా అధ్యక్షులు మర్శకట్ల బాలరాజు (శౌరి), జిల్లా డైరెక్టర్ చింతకాయల వెంకటేశ్వరరావు సమక్షంలో గురువారం పరిశీలన చేయడం జరిగిందని,కల్లూరు చంద్రుపట్ల ,చెన్నూరు, ఎర్ర బోయినపల్లి , తాళ్లూరు వెంకటాపురం ,లోకవరం ,పెద్ద కోరుకొండి ,చిన్నకోరుకొండి, సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులతో ఇట్టి విషయం గురించి మాట్లాడటం జరిగిందని అన్నారు.ప్రతి చెరువు కుంటలకు చేపలు బయటికి పోకుండా అమర్చిన జాలీలు వలలు కొట్టుకొని పోవటం వలన టన్నుల కొద్ది చేపలు నష్టపోయినారు. ఈ సందర్భంగా మండలంలోని మత్స్యకారులంతా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి నిరాశ్రయులైనారు. కావున ప్రభుత్వం వారికి తమ నష్టాన్ని వివరించి ఆర్థికంగా ఆదుకోవాలని మర్శకట్ల బాలరాజు (శౌరి) మీడియాతో అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అడహాక్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, పరిశీలనలో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయి సంఘాలన్నీ కోలుకోలేని పరిస్థితిలో ఉన్నాయి .కాబట్టి తక్షణమే ప్రతి మత్స్యకారునికి పదివేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ప్రతి చెరువుకు జాలీలు వలలు నిమిత్తం రూ ,30 వేల రూపాయలు నుంచి రూ,50 వేల రూపాయల వరకు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# 'గురుదేవో మహేశ్వరః త్రివేణి లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు











**ఖమ్మం** సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించి గౌరవించుకోవడం. ఈ కార్యక్రమంలో త్రివే ఓణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నిం పుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమ హార్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ త్రివేణి పాఠశాల సి ఓ టీం మెంబెర్ చీకటి అప్పారావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రానైట్ ట్రేడర్స్ మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**ఖమ్మం ,సూర్య బ్యూరో సెప్టెంబర్ 05**ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కరుణగిరి సమీపంలో గల రాజీవు గృహ నిర్మాణ అ-పార్ట్మెంట్స్ నందు వరదలతో ఇబ్బందులు ఎదురు పడుతున్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అసోసియేషన్ యొక్క గౌరవ సలహాదారులు బండి కృష్ణారావు, వెంపటి ఉపేందర్, నరేందర్, అధ్యక్షులు కిషన్ సెక్రెటరీ షేక్ జానీ, ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం, కృష్ణ, మిగతా సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# రామ సహాయం అనసూయమ్మ గారి జయంతి సందర్భంగా అన్నదానం



**ఖమ్మం:** శ్రీమతి రామసహాయం అనసూయమ్మ జయ తి సందర్భంగా నగర లోని అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శారణాలయ లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురా రెడ్డి అన్నదానం చేశారు. 227 మంది మతి స్థిమితం లేని, అనాధ, దివ్యా గ, వృద్దులకు భోజనాలు అందించారు. ఈ స దర్భంగా ఎంపీకి అనాధ శరణాలయం నిర్వాహకులు అన్నం శ్రీనివాస రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యకమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, స్వామి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుతుంబాక బసవ నారాయణ కుటుంబానికి ఎంపీ పరామర్శ



**ఖమ్మం అర్బన్:** వీ. వెంకటాయపాలెం కు చెందిన సీనియర్ నాయకులు కుతుంబాక బసవ నారాయణ మృతి చెందగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి గురువారం నివాళులర్పించారు. మృతదేహాన్ని సందర్శించి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాపా ఆదినారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రూ,25 వేలు వితరణ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 5 :** పట్టణానికి చెందిన బాలాజీ స్కూల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో ఇటీవల భారీగా కురిసిన అకాల వర్షాలు వల్ల వరద బాధితులకు బాలాజీ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థుల సహకారంతో రూ ,25 వేల రూపాయలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను గురువారం ఖమ్మం లో కలిసి అట్టి రూ,25 వేల రూపాయల పైకమును మంత్రి తుమ్మలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ రూ ,25 వేల రూపాయలు వితరణ చేసినందుకు మాకు చాలా ఆనందంగా ఉందని వారు తమ ఆనందాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ పాఠశాల కరస్పాండెంట్ వలసల బాలాజీ, సత్తిరెడ్డి ప్రధానోపాధ్యాయులు నరేంద్ర కుమార్, కిరణ్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పేద యువతి వివాహానికి బీరువా వితరణ



**ఖమ్మం సెప్టెంబర్ 5 :** పేద యువతి వివాహానికి అవామే ఎ హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ ఖరీదైన రెండు డోర్ల బీరువాను వితరణ చేసింది. ఖమ్మం నగరంలో జైన్ మసీదుకు ఇమామె ఖతిబ్ గా, జమియత్ ఉలేమా ఏ హింద్ రాష్ర కమిటి సభ్యులు గా, ఇతేమాద్ ఉర్దూ దినపత్రిక కరస్పాండెంట్ గా విధులు నిర్వహిస్తున్న హఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ ఈ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మెన్ గా పని చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం తిప్పన్న పల్లి గ్రామానికి చెందిన కూలీ పనులు చేసే యాకూబ్ కుమార్తె వివాహానికి గాను ఈ ఫౌండేషన్ చైర్మన్ జవ్వాద్ కూ దరఖాస్తు చేసుకోగా బీరువాను వితరణ చేశారు. పేదల వివాహాలు ,చదువులు ముస్లిం పర్వదినోత్సవాల సందర్భంగా కిట్స్ పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతుంటారు.

## మున్నేరు వరద ముంపుకి గురైన బాధితులకు జిల్లా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సహాయం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): –** ఖమ్మం నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్కెన మంచికంటి నగర్, రామన్నపేట, దానవాయగూడెం పార్క్, బొక్కలగడ్డ, పద్మావతినగర్, వెంకటేశ్వరనగర్, బీరప్ప టెంపుల్ రోడ్ ఏరియాల్లో వున్న నిర్వాసితులకు బట్టలు, నిత్యావసర వస్తువులను పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ నగరంలో ఎన్నడూ లేనంతగా వరదలు వచ్చాయని సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకొని వారికి పునరావాసం కల్పించాలని ఆమె కోరారు. జిల్లా ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వాసితులకు ధైర్యం కల్పిస్తూ వారికి అన్ని రకాలుగా సేవలందిస్తున్నారని చెప్పారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి వెనుక భాగంలో వున్న ఇళ్ళల్లో వరదల వలన ఇండ్లలో పేరుకుపోయిన బురదను శ్రమదానం చేసి 20 మంది వాలంటీర్స్ ఇళ్ళను క్లీన్ చేశారు. జిల్లా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వాసితుల కుటుంబాలకు ఆదుకొనేందుకు ఇప్పటి వరకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధ్వంసలాపురం న్యూ కాలనీలో 400 మందికి భోజన వసతి, పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ, వెయ్యి మందికి వాటర్ బాటిల్స్ పంచడం జరిగిందన్నారు. నిర్వాసితులకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భోజన వసతి, బట్టలు పంపిణీ చేయటం అభినందనీయమని భారతి అన్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డివిజన్‌లో శ్రమదానాలు చేసి, ఇళ్ళను శుభ్రం చేయటం, ప్రజలు కష్టాలలో వున్నప్పుడు వారిని ఆదుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో బట్టలను సేకరించి 10 కుటుంబాలకు నిత్యావసరాలను అందించటం జరిగిందన్నారు. సత్తుపల్లి పట్టణం నుండి నిర్వాసితులకు ప్రత్యేకంగా బట్టలు తీసుకొచ్చి 100 కుటుంబాలకు బోడేపూడి బాలయ్య, మునగాల మధులు అందించడం జరిగిందని వారికి ప్రజా సంఘాల నుండి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్‌కె జిల్లా కన్వీనర్ పారుపల్లి జాన్సీ, ఎకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ బండారు రమేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.బషీరుద్దీన్, చింతల రమేష్, కొంగర నవీన్, రావులపాటి నాగరాజు, కూరపాటి శ్రీను, యర్రా సాయి, కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, ఐద్వా నాయకులు పి.నాగసులోచన, మాదినేని లక్ష్మి, గుడిమెట్ల రజిత, వసుంధర భాస్కరాణి, బివికె వై.శ్రీనివాసరావు, వీరబాబు, నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, వి.మోహన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ,25 వేలు వితరణ



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 5 :** పట్టణానికి చెందిన బాలాజీ స్కూల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల ఆధ్వర్యంలో ఇటీవల భారీగా కురిసిన అకాల వర్షాలు వల్ల వరద బాధితులకు బాలాజీ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థుల సహకారంతో రూ ,25 వేల రూపాయలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను గురువారం ఖమ్మం లో కలిసి అట్టి రూ,25 వేల రూపాయల పైకమును మంత్రి తుమ్మలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ రూ ,25 వేల రూపాయలు వితరణ చేసినందుకు మాకు చాలా ఆనందంగా ఉందని వారు తమ ఆనందాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ పాఠశాల కరస్పాండెంట్ వలసల బాలాజీ, సత్తిరెడ్డి ప్రధానోపాధ్యాయులు నరేంద్ర కుమార్, కిరణ్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వరద బాధితులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ వితరణ




.... వరదలతో అతలాకుతలం అవుతున్న ఖమ్మం ప్రజలకు అండగా నిలిచేందుకు ఖమ్మం లోనే గ్రేస్ సర్వీస్ సొసైటీ సమస్త వారు స్పందించి 01-09-2024. నుండి 05-09-2024 వరకు వరద బాధిత కుటుంబాలకు భోజనము అల్పాహారం దుప్పట్లు, చీరలు నిత్యావసర వస్తువులు బియ్యం 4250 కుటుంబాలకు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సమస్త ప్రతి విధులు సిబ్బంది, సహాయక బృందం పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో తనికెళ్ల గ్రేస్ సర్వీస్ సొసైటీ బృందం పాల్గొనడం జరిగింది






## కారేపల్లిలో అమ్మ హాస్పిటల్ ప్రారంభం

### గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించాలి..
### సింగరేణిలో నూతన "అమ్మ దవాఖాన" ప్రారంభం..
### మండల ప్రజలకు అందుబాటులోకి రానున్న హాస్పిటల్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్5)మండల కేంద్రంలో గురువారం అమ్మ హాస్పిటల్‌ను ప్రారంభించారు. చంద్రళ్లగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ అజ్మీర భగత్‌సింగ్, ఎంబీబీఎస్, అజ్మీర సుభాష్‌చంద్రబోస్, ఎంబీబీఎస్, ఎంఎస్(ఆర్థో) సోదరులు ఆధ్వర్యంలో కారేపల్లిలో అమ్మ అసుపత్రి ని వారి తల్లిదండ్రులు అజ్మీర సామ్య%-%పద్మల చేతుల మీదిగా ప్రారంభించారు. ఈ అసుపత్రిలో చిన్నపిల్లలు, ఆర్థోపెడిక్ సర్జన్ సేవలను అందించనున్నారు. అధునిక వైద్య పరికరాలు, ల్యాబ్‌తో ఈ అసుపత్రిని స్థాపించారు. ఈసందర్బంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినినే రాఘవులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వైద్య మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఏజన్సీ గ్రామంలో పుట్టి వైద్యవిద్యనభ్యసించిన సోదరులు ఏజన్సీ ప్రాంతంలోనే అమ్మవైద్యశాలను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సేవాభావంతో పేదలకు వైద్యసేవలు అందించాలనిఆకాంక్షించారు. ఈసంధర్బంగా తమ గురువుల్కెన చెవుల వెంకటేశ్వర్లు, విద్వాన్ స్కూల్ అధినేత తాతా శ్రీనివాసరావులను డాక్టర్ సోదరులు సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, జీవన్‌లాల్ యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,ఎండీ.యాకూబ్‌అలీ, గుగులోత్ సంతోష్,తొగర శ్రీను, బానోత్ రాందాస్, సీపీఎం నాయకులు ముక్కా సీతారాములు, బీఆర్ఎస్ నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్, ఖలీలుల్లాఖాన్, జీవన్‌లాల్ యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న తదితరుల పాల్గొన్నారు

## ముప్పు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి: డిఎంహెచ్ఓ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ : –** వరద ముప్పుకు గురైన రాకాసి తండా లో అంటు వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని డి ఎం హెచ్ ఓ వట్టికూటి సుబ్బారావు తెలిపారు బుధవారం మండలంలోని రాకాసి తండా వరద బాధితుల పునరావసకేంద్రమైన జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అజ్మీర తండ గ్రామపంచాయతీ శివారు రాకాసి తండాలో ఆయన పర్యటిచారు వర్షాకాలం వ్యాధుల వ్యాప్తి ఎక్కువ వరద ముప్పు ప్రాంతాలు అయితే ఈ మ్ముప్పు మరింత ఎక్కువ. ఈ పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఆరోగ్యశాఖ అధికారి (డి ఎం హెచ్ ఓ) తెలిపారు అన్ని ప్రాంతాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తం చేశామన్నారు క్షేత్రస్థాయిలో సర్వేలు ముప్పు ప్రాంతాల్లో చేపట్టిన చర్యలు వివరాలు ఆయన వెల్లడించారు. ఆశ వర్కర్లు , ఏఎన్ఎంలు, ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధి, వ్యాప్తిని నియంత్రించేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం వైద్యాధికారి, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్స్ ఉన్న బృందం సర్వేల్లో పాల్గొంటున్నాయి వైద్య సిబ్బంది కి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత, పరిశుభ్రమైన నీరు ఆహారం తీసుకునే విధంగా సూచనలు చేయాలని డయేరియా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పి వినయ కుమారి ఏఎన్ఎం లు ఆర్ సీత అనిత ఆశా వర్కర్లు రేణుక విజయ తదితరులు పాల్గొన్నారు







## కుతుంబాకకు కు నివాళి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

తొలితరం తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆ పార్టీ వ్యవస్థాపక ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు కుతుంబాక బసవనారాయణ(90) పరమపదించిన విషయం తెలుసుకొని గురువారం వారి స్వగృహం రఘునాధపాలెం మండలం వేపుకుంట్ల వెంకటాయపాలెం గ్రామంలో పార్థివ దేహానికి పూలమాలవేసి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘన నివాళులర్పించారు పాల్గొన్న ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,నల్లమల్ల వెంకటేశ్వరావు,ఎర్రగర్ల హనుమంతరావు,కుతుంబాక సీతారాం తదితరులున్నారు



# ఉత్తమ ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులు ప్రధానం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఆ మా'స్టారు' ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు -నేటి ఉపాధ్యాయలోకానికి ఆయనో దిక్సూచి తిరుమలాయపాలెం మండలంలోని తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర. కొందరు మాత్రం బడికి వచ్చామా వెళ్లామా అన్నట్టు ఉంటారు. వృత్తి బాధ్యత నిర్వర్తించడాన్నే భారంగా భావిస్తుంటారు. కానీ ఆయనకు మాత్రం వృత్తి కన్నా విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం. ఓ వైపు సామాజిక కార్యకర్తగా మూఢ నమ్మకాలు పారదోలుతూ మరోవైపు ఉపాధ్యాయుడిగా భావిభారత పౌరులను తయారు చేశారు. సమాజానికి తనవంతుగా కృషిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనే ఖమ్మం జిల్లాకు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాస్టారు. 1996లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. పెసర ప్రభాకర్ రెడ్డి, బయోలాజికల్ సైన్స్ టీచర్, తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెంలో పనిచేస్తున్నాడు. సైన్స్ మరియు విద్యపై మక్కువతో, ఏజెన్సీ ప్రాంత పాఠశాలల్లో 28 సంవత్సరాల అనుభవంతో, బలమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నాడు మరియు విజయవంతమైన ట్రాక్ రికార్డ్ ను పెంపొందించుకున్నాడు , 2024 లొ జాతీయ ఉపాధ్యాయ పురస్కారానికి వరించింది ఉన్నస్థానం నుంచి ఉన్నతమైన స్థానానికి చేర్చే దైవమే ఉపాధ్యాయుడు. విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే కాకుండా తనకున్న విజ్ఞానంతో ప్రజల్లోనూ పలు అంశాలపై అవగాహన కల్పిస్తేనే ఆ గురువు చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి కోవకు చెందిన వారే , ఉపాధ్యాయ వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చడమే కాకుండా బడుల రూపురేఖలను మార్చారు.

**ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థాయికి :**
విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ,నిబద్ధత కలిగిన వ్యక్తిగా పేరుగాంచిన పెసర ప్రభాకర్ రెడ్డిప్రతిభకు గుర్తింపుగా అవార్డులెన్నో....
జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఫెసిలిటీటర్ అవార్డును అప్పటి. కలెక్టర్ అందజేశారు. 2008లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డును సొంతం చేసుకున్నారు. జనాభా లెక్కల్లో ఉత్తమ గణకుడిగా నిలిచారు. సామాజిక సేవకుడిగా అందెశ్రీ చేతులు మీదుగా ప్రశంసలు అందుకున్నారు. గ్రీట్ చారిటబుల్ ట్రస్ట్, మదర్ థెరిస్సా ట్రస్ట్ గురుబ్రహ్మ అవార్డుతో సత్కరించింది. ఎన్నికల కమిషన్ మాస్టర్ ట్రైనర్గా విధులు నిర్వహించారు. 2016లో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా నిలిచారు. ఇలా ఎన్నో అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు.

**అదనపు బాధ్యతలెన్నో...**
రాజీవ్ విద్యా మిషన్, రాష్ట్ర మాధ్యమిక శిక్షా అభియాన్లు నిర్వహించే ఉపాధ్యాయ శిక్షణ తరగతులకు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా, మాడ్యూల్స్ రచయితగా ప్రభాకర్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ పాఠాల తయారీ కార్యక్రమంలో కాంపోనెంట్







డెవలప్మెంట్ సభ్యుడిగా ఉన్నాడు. స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ(ఎస్ టి), స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనీ(ఎస్సిఇఆర్ టి)ల ఆధ్వర్యంలో 49 ప్రత్యక్ష తరగతులను నిర్వహించడం గమనార్హం. ఎస్సింజరి నిర్వహించే రాష్ట్ర స్థాయి సెమినార్కు ప్రభాకర్ రెడ్డి రచించిన ఆర్టికల్స్ రెండుసార్లు ఎంపికయ్యాయి. ఇలా చెప్పుకుంటూ వెళితే ప్రభాకర్ రెడ్డి ప్రతిభ అనన్యం. అటువంటి ఉపాధ్యాయులను అందరూ ప్రభాకర్ రెడ్డి ప్రతిభకు గుర్తింపు ఎన్నో అవార్డులు ఆయన సొంతమయ్యాయి. ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు :**
విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించేలా వారిని వెన్ను తట్టి ప్రోత్సహించేవారు ప్రభాకర్ రెడ్డి సైన్స్?లో ఉన్న రహస్యాన్ని వినూత్నంగా బోధించి వారిని చైతన్యపరిచేవారు. క్రీడారంగంలో సైతం శిక్షణ ఇప్పిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయికి ఎంపికయ్యేలా చూశారు. ఇలా ప్రతి అంశంలో ఉన్నతంగా ఆలోచించి అందరి అంచనాలకు భిన్నంగా పాఠశాల ఖ్యాతిని తారాస్థాయికి చేర్చారు. మెప్పుల కోసం పనిచేయలేదని సామాజిక బాధ్యతతోనే విధులు నిర్వర్తించానని పెసర ప్రభాకర్ రెడ్డి చెబుతున్నారు. మూఢ నమ్మకాలపై ప్రజల్లో అవగాహన కల్పించరు అంతేకాకుండా కాకుండా సామాజిక కార్యకర్తగా మరో కోణాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు సమాజంలోని అంశాలను జోడించి పాఠాలను చెబితేనే ఉన్నత స్థానాలకు వెళ్తారని, ఆ బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుల మీద ఉందంటున్నారు ప్రభాకర్ రెడ్డి. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి సార్ ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని స్థానికులు అంటున్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి ఓ వరం.

**- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.**





**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇలాంటి పథకాలు పేదింటి ఆడపడుచులకు ఓ వరం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక రైతు వేదికలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింట్లో ఆడబిడ్డలకు పెళ్లి చేయాలంటే ఎన్నో కష్టాలు చేయాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితుల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకుంటుందని అన్నారు. ఇటీవల కారేపల్లి మండలం గంగారం తండాకు చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని తన తండ్రి మోతిలాల్ తుఫాన్ లో ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని విధాలుగా ఆదుకుందని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని పనిని తెలంగాణ ముఖ్యమంత్రి చేస్తున్నారని, అశ్విని సోదరున్నికి అర్హత కలిగిన ఉద్యోగం ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అశ్వినీ కుటుంబానికి 10 లక్షల రూపాయల చెక్కుతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో మండలంలో నష్టపోయిన పంట పొలాలు, దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి సర్వే చేయాలని అన్ని శాఖ అధికారులను ఆదేశించారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ఈ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని రుణమాఫీ విషయంలో ఎవరు అధైర్య పడవద్దని, ఏమైనా సాంకేతిక కారణాలు ఉంటే త్వరలో పూర్తిస్థాయిలో సరిచేసి అర్హత కలిగిన రైతులందరికీ రైతు రెండు లక్షల రుణమాఫీ అమలయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక సాయి ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, భూక్య లాలు నాయక్, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్. బానోత్ రామారావు, పఠాన్ మజీద్ ఖాన్, వీరు నాయక్, మాదినేని లెనిన్, ఉప్పెర్ల ఆనంద్ ప్రసాద్, కట్ట సత్యనారాయణ, ఏంగ్రాతి రోహిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# 17 లక్షలరూ" సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన:ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**వైరా. సూర్యమేజర్ న్యూస్** వైరా నియోజకవర్గ వైరా మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాలోత్ రాందాస్ నాయక్ చేతులమీరగా లబ్ధిదారులకు అందించడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూకళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ 55 చెక్కులు 17 లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది ఈ యొక్క లబ్ధిదారులు వారి యొక్క ఆర్థిక అసలు వాటిని ఉపయోగించుకోవాలని కోరినారు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ వారి అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వం నడుచుకుంటుందని ఇది ప్రజా ప్రభుత్వాన్ని అన్నారు. అదేవిధంగా కారేపల్లి సింగరేణి మండలం లో చీమలపాడు గ్రామంలో గత ప్రభుత్వం ఆనాటి ఎమ్మెల్యే ఎంపీ పర్యటనలో బాణాసంచా కాల్చి అది ప్రమాదానికి దారి తీస్తే అనేకమంది మరణించడం జరిగింది క్షతగాత్రులుగా మారడం జరిగింది ఆ ఘటనపై అప్పటి ముఖ్యమంత్రిగాని మంత్రులు గాని స్పందించలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ప్రభుత్వంలో వరద ప్రవాహానికి కొట్టుకుపోయి మరణించిన వారిని పరామర్శించడానికి స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పర్యటించి నివాళులర్పించడం జరిగింది, అదేవిధంగా మరణించిన వారికి ఎక్స్గ్రేషియా కింద 5 లక్షలు చొప్పున చెక్కును అందించడం జరిగింది. మరియు వారికి నివాసగృహం ఇంద్రమ్మ ఇల్లుని మంజూరు చేయటం జరిగింది అక్కడ యువ శాస్త్రవేత్తని కోల్పోయామని వాళ్లు మరణించిన దగ్గర్నుంచి వారి గ్రామానికి ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలోఆ గ్రామానికి వెళ్లడం జరిగింది వారి చిత్రపటాలకు నివాళులర్పించి ఎక్స్గ్రేషియా ప్రకటించడం



జరిగిందిజరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, పాలేటి నరసింహారావు, రాంపూడి రోశయ్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మమ్మీ అశోక్, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి శబరినాథ్, ధర్నా రాజశేఖర్, పల్లపు కొండలు, చప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల శ్రీను, కర్నాటి హనుమంతరావు, కన్నగంటి హుస్సేన్, కోసూరి శ్రీను, వెంపటి రంగారావు, కోస్టాల మాజీ సర్పంచ్ జయరాజు, తేళ్లూరి వీరయ్య, వాంకుడోత్ బిక్యా, తేజావత్ బాలమ్మ, వైరా తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కూలిన ఇండ్లను పరిశీంచిన తహసీల్దార్..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్5)మండల కేంద్రంలోని సింగరేణి గ్రామం భరత్ నగర్ కాలనీలో తుఫాన్తో కూలిన ఇండ్లను సింగరేణి తహసీల్ధార్ ఎస్. సంపత్కుమార్, ఆర్ఐ ఎన్. నర్సింహరావు గురువారం పరిశీలిం చారు. సింగరేణి భరత్నగర్ కాలనీలో చలివేంద్రం లక్ష్మినారాయణ, భాగ్యనగర్తండా అజ్మీర బాల లు ఇండ్లుకోల్పోవటంతో బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ దృష్టికి తీసుకవచ్చారు. స్పంధించిన ఎమ్మెల్యే బాధితులకు ధైర్యం చెప్పాలని అధికారులను ఆదేశించారు. దీంతో తహసీల్ధార్ ఇండ్లను పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుతో పాటు నష్టపరిహారం అందేలా చేస్తానని ఎమ్మెల్యే హామీఇచ్చారు. కూలిన ఇండ్ల కాంగ్రెస్ నాయకులు మేదరి వీరప్రతాఫ్, సురేందర్మని యార్, ఎండీ. హనీఫ్,ఆదెర్ల రాములు పరిశీలించి బాధితులతో మాట్లాడారు.

# లక్ష్యటాలెంట్ స్కూల్ లో టీచర్స్ డే వేడుకలు

## అధ్యాపకులను సత్కరించిన ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్









**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా వియ్యం బంజర్ లోని లక్షా టాలెంట్ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాబోధనలతో పాటు క్రమశిక్షణ, దేశభక్తిని బాల బాలికలకు నేర్పించి నేటి బాల బాలికలను ఉత్తమ భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులు, అధ్యాపక ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తారు. నిస్వార్ధంగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థానాలకు చేర్చడంలో గురువులు కృషి వెలకట్టలేనిది. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా లక్ష టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ ఉపాధ్యాయుడు భారతదేశ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల అధ్యాపకులను గౌరవిస్తూ సీల్డ్ అందజేసి ఘనంగా సత్కరించారు.

# వరద బాధితులకు నిత్యవసర వస్తువులు అందిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల బృందం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండల పరిధిలోని రామచంద్రాపురం సుర్దేపల్లి గ్రామాలు ఏటి ప్రవాహానికి గురై నిరాశ్రయులుగా ఉన్న కుటుంబాలను గుర్తించి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు గ్రామాల్లో వరద బాధితులకు నిత్యవసర వస్తువులు,బియ్యం,కిరాణా సరుకులు,దుప్పట్లు,చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల... మాట్లాడుతూ...నీటి ప్రవాహానికి గురై సర్వస్వం కోల్పోయిన కుటుంబాలను పార్టీ ఆదుకోవడం ఆనందంగా ఉందన్నారు. మంత్రి పొంగులేటి సహాయ సహకారాలతో వరద బాధితులకు నిత్యవసర వస్తువులు అందించడం జరుగుతుందని అన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనునిత్యం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. యర్రయ్య, ఈజీఎస్ ఏపీవో. ఆర్. సునీత,నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, మండల నాయకులు మామిడి వెంకన్న,మైసా శంకర్, కడియాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# అల్లకల్లోలం..... వరద ముంపులో రాకాసి తండా











**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

వరద ప్రభావిత ప్రాంతాలు ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు. పరిశీలించిన అదనపు కలెక్టర్., పొడిసెట్టి. శ్రీజ

వరద బాధితులకు అండగా.... ముందుండి సహాయక చర్యలు చేపడుతున్న. ఎంపీడీవో, ఎమ్మార్వోఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీగా దెబ్బతిన్నటువంటి రాకాసితండా లో సహాయక చర్యల్ని సర్కారు ముమ్మరం చేసింది. వరదల నుంచి తేరుకుంటున్న రాకాసితండా లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేలా యంత్రాంగాన్ని మోహరించింది. కేటాయించింది. పారిశుద్ధ్యం, వైద్య సేవలు, విద్యుత్తు పునరుద్ధరణ, తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలగించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. వీలైనంత త్వరగా వరద ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తెచ్చేలా యంత్రాంగమంతా కార్య రంగంలోకి దిగింది. బాధితుల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో 300 మంది తలదాచుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానంగా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. వరదకు పూర్తిగా దెబ్బతిన్న రాకాసి తండా లో సహాయక చర్యలు వరదకు ఇళ్లలో బురద వచ్చి ఇంట్లోని సమన్లు దెబ్బతిన్నాయి ప్రస్తుతం వీధుల్ని శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం పారిశుధ్య చర్యలు, క్లోరినేషన్, సైడు కాలువల పునరుద్ధరణ, రోడ్లు శుభ్రపరచుట రోడ్ల పైన పడిన భారీ వృక్షాలు తొలగింపు, కూలిపోయిన గోడలు తొలగించడం వంటి పనులని చేయించడం జరిగింది. వంటి పనులు చేస్తున్నారు.

**వీలైనంత త్వరలోనే సాధారణ పరిస్థితులు తెచ్చేలా చర్యలు చేపడుతున్నాం. ఎంపీడీవో. షేక్ షీలార్ సాహెబ్**

వరద ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా బురద మేటలు వేసిన ప్రాంతాలు, పారిశుధ్య పనులు శరవేగంగా కొనసాగిస్తున్నారు. కాలనీల వారీగా వాహనాలు ఏర్పాటు చేసి చెత్త సేకరిస్తున్నారు. వీధుల్ని శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం వంటి పనులు చేస్తున్నారు. కార్మికులు విధుల్లో నిమగ్నమయ్యారు. వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్య శాఖ ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు పెట్టారు. ప్రత్యేక బృందాలు ఇంటింటి సర్వే చేపట్టాయి. మూడ్రోజులుగా అంధకారంలోనే మగ్గుతున్న వరద ప్రభావిత ప్రాంతంలో ఇప్పుడిప్పుడే విద్యుత్తు పునరుద్ధరణ జరుగుతోంది. . వరద ప్రభావిత ప్రాంతాల్లో వీలైనంత త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనేలా చేస్తామని అధికారులు భరోసా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ఎంపీ ఓ సూర్యనారాయణ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య లహరి హెల్త్ సూపర్వైజర్ పి వినయ కుమారి ఏఎన్ఎం ఏఎన్ఎంలు ఆర్ సీత ఆశ రేణుక విజయ స్పెషల్ ఆఫీసర్ ఉదయశ్రీ పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ అనూష రమేష్ భాస్కర్ దీప్తి అంజయ్య పారిశుద్ధ్య కార్మికులు మేగడ సైదులు నాగండ్ల పుల్లయ్య కత్తుల బిక్షం తదితరులు పాల్గొన్నారు

# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని నీట మునిగిన పంట పొలాలను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. గత నాలుగు రోజులుగా భారీ వర్షాలకు మండలంలో రోడ్లు పంట పొలాలు అతలాకుతలం అయిన మీనవోలు,మలంగవాడం,మామునూరం పెద్దగోపవరం, లింక్ రోడ్డు వద్ద పంట పొలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరావు పరిశీలించి అధికారులను పంట నష్టం పై నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందు రైతులు నీట మునిగిన వరి, పత్తి పంట పొలాల రైతులు మొరపెట్టుకున్నారు. త్వరలో వ్యవసాయ శాఖ కేంద్ర మంత్రి పరిశీలనకు వస్తారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నల్లమల వెంకటేశ్వరరావు , ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, అనుమోలు కృష్ణారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపరెడ్డి నాగిరెడ్డి,తాసిల్దార్ ఉషా శారద, వ్యవసాయ శాఖ ఏవో రాధ, మధిర కౌన్సిలర్ మల్లాది వాసు,శీలం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీనివాసరావు మీడియా చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకట నరసయ్య, ఎస్.కె ఇస్మాయిల్,శీలం వెంకటరామిరెడ్డి,యూత్ నాయకులు వేజెండ్ల సాయికుమార్, మండల యువజన అధ్యక్షుడు దేవరకొండ రాజీవ్ గాంధీ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దేవరకొండ శ్రీను,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె జాన్ బాషా,యన్నం పిచ్చిరెడ్డి,జి. బాబురావు, బుల్లెట్ వెంకట నారాయణ,బుర్ర నారాయణ,వేమిరెడ్డి వెంకటరెడ్డి,నన్నపనేని రామారావు,మొగిలి అప్పారావు,సొసైటీ చైర్మన్లు శీలం అక్కిరెడ్డి,కుడుములు మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు జాతీయ నిర్మాతలు





**గురువులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉన్నది**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని**

**ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు**

**100 మంది ఉపాధ్యాయులకు సన్మానం, ప్రశంసా పత్రం అందజేత**

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** ఐడిఓసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరా చారి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు తనకు గురువులుగా ఉన్న వారందరినీ పేరుపేరునా స్మరించుకుంటూ ఉపాధ్యాయుడు జాతీయ నిర్మాతలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతూనే ఎంపిక కాని వారందరినీ తనలాగే విద్యార్థులందరూ జ్ఞాపకం పెట్టుకుంటారని వారు కూడా ఉత్తమ ఉపాధ్యాయులేనని అన్నారు. నిత్యజీవితంలో ప్రతి విషయంలోనూ గురువులు ఉంటారని, ఏదో ఒక సరికొత్త విషయాన్ని నేర్చుకుంటూ తరగతి గదిలో విశిష్ట బోధన చేయాలని విద్యార్థుల హృదయాలలో గురువు స్థానాన్ని పదిల పరుచుకోవాలన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తన విజయాన్ని కోరుకున్నారని ఉపాధ్యాయులు అంటే తనకు ఎనలేని గౌరవమన్నారు. గురువులకు ఈ సమాజంలో ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. గతంలో గురువులు, విద్యార్థి బడికి రాని సందర్భంలో ఇంటికి వెళ్లి పట్టుకొచ్చే పరిస్థితుల నుండి ప్రస్తుతం విద్యార్థులను మందలించలేని స్థాయికి విద్యావ్యవస్థ మారిందని తెలియజేశారు. గురువులు సమాజసేవకులుగా ఉండి విద్యార్థుల క్రమశిక్షణలో పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ప్రగతి సాధించాలని వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి చారి మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల నివేదికను సమర్పించారు. గడిచిన 2022, 2023 మరియు 2024 విద్యా సంవత్సరంలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక ఆయిన 100 మంది ఉపాధ్యాయులకు సన్మానం, ప్రశంసా పత్రం అందిస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు గత రెండు సంవత్సరాలలో రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్జిల్లా విద్యాశాఖ అకాడమీక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ షేక్ సైదులు జిల్లా బాలిక అభివృద్ధి అధికారి జేఅన్నామణి ఏసిజిఈ మాధవరావు, మీడియా ఇంచార్జి దస్తగిరి జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో శ్రీ దుర్గసాయి నృత్యనికేతన్, అభినయ నృత్య నాట్యాలయం, కేజీబీవి పాల్వంచ విద్యార్థినులచే నృత్య కళ రూపాలు, నిర్వహించారు అవి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటోలు అందజేసి సత్కరించారు.

# విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావుకు సన్మానం



**ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారని కొనియాడిన ఆరెం**

**శాలువాలతో సత్కరించి సన్మానించిన పౌర సమాజం**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు,మండల మాజీ విద్యాధికారి డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వరరావు ను జూలూరుపాడు మండల పౌర సమాజం ఘనంగా సన్మానించారు.గురువారం పాపకొల్లులోని వెంకటేశ్వరరావు నివాసంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశ్రాంతి సింగరేణి అండర్ మేనేజర్ అరెం రామయ్య ఆధ్వర్యంలో వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి మద్దిశెట్టి వెంకటేశ్వరరావు చదువులు ప్రారంభించారని,ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి మండల విద్యాశాఖ అధికారిగా పదవీ విరమణ పొందారని తెలిపారు.ఆయన ఉద్యోగ ప్రస్థానంలో వివిధ ప్రాంతాల్లోని అనేకమంది విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దారని తెలిపారు.ఆయన విద్యాబుద్ధులు నేర్పిన నాటి విద్యార్థులు ఉపాధ్యాయ, డాక్టర్,ఇంజనీర్,లాయర్లుగా ఇంకా అనేక విధాలుగా ప్రభుత్వ సంస్థలలో కొనసాగుతూ ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. పదవి విరమణ అనంతరం ఆయన సేవలను గుర్తించిన అనేక స్వచ్ఛంద సంస్థలు, సాహితీ అకాడమీలు,డాక్టరేట్ మొదలుకొని అనేక అవార్డులు ఇచ్చి సన్మానించారని తెలిపారు. ఆయనను వరించిన అవార్డులతోపాటు, స్వర్ణ కంకణం, మరెన్నో ఎన్నో బంగారు పతకాలు వెంకటేశ్వరరావును వరించాయన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టరేట్ మద్దిశెట్టిని వరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని, భారతదేశం లోనే అత్యుత్తమ పురస్కారమైన పద్మశ్రీ,పద్మభూషణ్ వంటి మకుటాలను ఆయనను వరించాలని ఆరెం రామయ్య ఆకాంక్షించారు.వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసిన పెరిన్నికైనా వ్యక్తుల్లో మద్దిశెట్టి వెంకటేశ్వర్ల ప్రథమ స్థానంలో నిలుస్తారని తెలిపారు.విద్యార్థుల పట్ల బాధ్యతతో మెలుగుతూ వారితో మమేకమై విద్యాబుద్ధులు నేర్పి,వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు ను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఆయన సేవలను గుర్తించిన పలు సంస్థలు అనేక అవార్డులు రివార్డులతో సత్కరించుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఆయన జీవిత ప్రయాణం, ఉపాధ్యాయులుగా ఆయన అనుభవాలు నేటి విద్యార్థులకు దిక్సూచిగా నిలుస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.అలాగే ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రోకటి రంగారావు, మద్దిశెట్టి అప్పారావు, మోదుగు సుగుణ రావు, పోతురాజు నాగరాజు, మోదుగు ఆదాం, ప్రభాకర్,షేక్ సిద్ధిఖ్, రోకటి నరసింహారావు, కోట కుమార్ బాబు, వేల్పుల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క రైతుకి ప్రభుత్వం అండగా ఉంటుంది

**వర్షాల వల్ల దెబ్బతిన్న పంట నష్టం పరిశీలించిన శాసనసభ్యులు కోరం కనకయ్య**



**ఇల్లందు రూరల్ ,సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలం పలు గ్రామ పంచాయతీలను వరద ముంపుకు గురైన ప్రాంతంలో గురువారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పర్యటించారు. ప్రతి రైతు పంటను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులని అధైర్య పడుద్దని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు వరద నష్టాన్ని పరిశీలించారు పంట పొలాలు నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికారులను క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మండల రాము,మహిళా నాయకురాలు బానోత్ శారద, ఆముదాల ప్రసాద్, తాటి బిక్షం, మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఉల్లింగ సతీష్ కాకాటి రమేష్, శివ, రేపల్లెవాడ గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )-** మండల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండలంలో ఎంతో మందికి విద్య నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దినటువంటి ఉపాధ్యాయ దంపతులు వారణాసి వెంకటేశ్వర్లు దంపతులను జిల్లా ఆర్యవైశ్య మహాసభ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొండ వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి రమేష్, ఆర్యవైశ్య మహాసభ ఉప కార్యదర్శి దాచుపల్లి పిచ్చయ్య, ఆంజనేయులు కిరాణా షాప్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం సహాయ కార్యదర్శి దాచేపల్లి హరికృష్ణ, జిల్లా యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సౌమిత్ పాల్గొన్నారు.

# ఐటిఐలో స్పాట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐ లలో స్పాట్ ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 20 తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐలోని ఎలక్ట్రీషన్, ఫిట్టర్, డ్రాఫ్ట్ మెన్ సివిల్, డీజిల్ మెకానిక్ ,కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (కోప) కోర్సు లలో సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. గతంలో దరఖాస్తు చేసి సీట్ రానివారు ఆన్లైన్లో ఆప్షన్ పెట్టుకోవాల్సిందిగా తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేయనివారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు. ఈ నెల 11నుంచి మీరు చేరదలచిన ఐటిఐ కి వెళ్లి సీట్ పొందాలని తెలిపారు. ఈ చివరి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చును. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9440206990కు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు.

# మందలపల్లిలో ఇళ్ల మధ్యనే పెంటకుప్పలు





జ్వర పీడితులుగా మారుతున్న ప్రజలు..

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో ఇళ్ల మధ్యనే పశువుల పెంటకుప్పలను ఉంచడంతో గ్రామ ప్రజలకు జ్వర పీడితుల గా మారి పలు రకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊరు చివరలో ఉండాల్సిన పశు వులు కొట్టాలు పశువుల పెంట కుప్పలు ఇళ్ల మధ్యనే ఉండటంతో వర్షాకాలం తరుణంలో ఈగలు దోమలు ఏర్పడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. సమస్యను పలుమార్లు సంబంధిత పంచాయతీ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు ప్రజల అనారోగ్యం పాలవుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు అని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోని పెంట కుప్పలను ఇళ్ల మధ్య నుండి నుంచి తీసివేయాలని కోరుతున్నారు.

# సింగరేణిలో మారుపేర్ల సమస్యను పరిష్కరించాలి – సిఐటియు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో జీఎం పర్సనల్ మేనేజర్,ఐఆర్ అండ్ పియం గా కవిత నాయుడు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ నాయకత్వంలో పూలబొకే సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన సంక్షేమం, అన్ని కేటగిరీలకు సంబంధించి సమస్యలు పరిష్కరించడంలో అవినీతి రహితంగా సర్వీసును కార్మికులకు అందించాలని కోరారు. మారుపేర్ల సమస్యతో అనేకమంది కార్మికులు చాలా కాలం నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పరిష్కరించుటలో కృషి చేయాలని కోరారు. 2022 సంవత్సరంలో ఆరు కార్మిక సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, టిబిజికేఎస్, హెచ్ ఎంఎస్, బిఎంఎస్ సంఘాలతో ఒప్పందం జరిగిందని దానిని అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వైహిస్తుందని, మారు పేర్ల సమస్యతో బాధపడుతున్న కార్మికులు పెన్షన్, డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్, పుట్టిన తేదీల్లో మార్పులు, అండర్ గ్రౌండ్ నుండి సర్ఫేస్ కు వచ్చిన వారికి బేసిక్ ఫిక్స్ేషన్ లో నష్టం జరుగుతుందని, వీటిని సరి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు, బ్రాంచి నాయకులు వైవి రావు, సూరం ఐలయ్య, గడల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగాలు కల్పించాలని సోలార్ ప్లాంట్ ముందు ధర్నా,




సిఐ జోక్యంతో ఆందోళనను వాయిదా వేసిన ఐఎఫ్టియు సిఐటియు నేతలు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న 35 మంది సెక్యూరిటీ గార్డులను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ గురువారం సోలార్ ప్లాంట్ ముందు ఐఎఫ్టియు సిఐటి ఆధ్వర్యంలో సోలార్ కార్మికులు ధర్నా చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఐఎఫ్టుయు నాయకులు షేక్ యాకుబ్ షావలి, సిఐటియు నాయకులు ఎస్.కె అబ్దుల్ నబీ, తాళ్లూరి కృష్ణ లు ఈ ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ అక్రమంగా తొలగించిన సోలార్ కార్మికులను వెంటనే పనులలోకి తీసుకోవాలని యుద్ధ ప్రాతిపదిక మీద సెక్యూరిటీ గార్డులకు ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు కారేపల్లి మాజీ జెడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, ఉసిరికాయపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్,భాగ్యనగర్ సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్, పోలంపల్లి సర్పంచ్ ధరావత్ భద్ర నాయక్ నాయకులు ఈ ధర్నాకు సంఘీభావం తెలిపారు. వీరితోపాటు గుగులోత్ సక్రు, కాంగ్రెస్ నాయకులు బోడ రవి, ఆదివాసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పూనమ్ శివరాం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ నాయకులు తేజ సంఘీభావం తెలిపారు. అనంతరం యూనియన్ నేతలు మాట్లాడుతూ నిర్వాసితులుగా భూములు కోల్పోయిన వాళ్లు సింగరేణి కాలుష్యానికి బాంబుల శబ్దానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న భూ నిర్వాసితుల పిల్లలు సోలార్ ప్లాంట్ లో సెక్యూరిటీ కార్డులుగా పనిచేస్తున్నారని, ఎనిమిది నెలలుగా పని చేయించుకొని గత మూడు రోజులుగా సెక్యూరిటీ గార్డులను తొలగించడం అన్యాయమని అక్రమమని వారు అన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ క్రమంలో కారేపల్లి సిఐ జోక్యంతో రెండు రోజులు ఆందోళనను వాయిదా వేసి విరమించారు. కారేపల్లి సీఐతో సిఐటియు, ఐఎఫ్టియు యూనియన్ నాయకులు అబ్దుల్ నబీ,షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ లు పాల్గొని చర్చించారు. కారేపల్లి సీఐ మాట్లాడుతూ సోలార్ కాంట్రాక్టర్ అనిల్ తో ఫోన్లో మాట్లాడటం జరిగిందని, సింగరేణి జిఎం శనివారం మాట్లాడదామని తెలిపారని ఈ లోగా ఎటువంటి ఆందోళనలకు పూనుకోవద్దని సీఐ తెలుపుతూ హామీ ఇవ్వడంతో చర్చల్లో పాల్గొన్న నాయకులు ప్రజాప్రతినిధులు కార్మికులు అంగీకరించడం జరిగిందని, ఈ ధర్నా కార్యక్రమాన్ని తాత్కాలికంగా రెండు రోజులు వాయిదా వేయడం జరిగిందని యూనియన్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డులు గాంధీ,ఏ. కిరణ్, జి శివలాల్ కుమార్ వీరేందర్ సింగ్, వాసం కిషోర్, కే శ్రీను,ఆర్ వెంకటేశ్వర్లు కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

# బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన ఏరియా జీఎం షాలేం రాజు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి, కిష్టారం ఓసి లలో పనిచేయుచున్న కార్మికులు రుద్రంపూర్, గౌతంపూర్ నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. వారి అవసర నిమిత్తము ఎండాకాలంలో కానీ వర్షాకాలంలో కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా రూ 3 లక్షల వ్యయంతో నిర్మించిన బస్సు షెల్టర్ ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ రుద్రంపూర్, గౌతంపూర్ లలో నివాసం ఉంటూ రోడ్డు మార్గం ద్వారా బస్సుల లో డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికుల నిమిత్తం ఈ బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే సింగరేణి లో కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉద్యోగులందరూ జీరో యాక్సిడెంట్ తో, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసి మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, డీజీఎం (పర్సనల్) బి శివ కేశవరావు, ఎజిఎం (ఈ ఎం) వి.దుర్గాప్రసాద్, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, అధికారులు ఎన్.యోహాన్, ఎస్ సదానందం, టి.సత్యనారాయణ, బి.మాధవ్, మదన్ మోహన్, ఎం. శ్రావణ్ కుమార్, ఎం. మురళి, జి. సంఘమిత్ర, హరీష్, వి.శ్రీనివాసరావు, కే.శేషశ్రీ ,ఇతర అధికారులు, సిబ్బంది, ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# గణేశ మండపాలను విద్యుత్ లైన్ల దగ్గర ఏర్పాటు చేయొద్దు

**ప్రతి సర్క్యూట్‌కు న్యూట్రల్ ఎర్త్ వైర్ ను సపరేట్ గా తీసుకోవాలి**

**సూపరింటెండింగ్ ఇంజనీరు మహేందర్**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** ఈ నెల 7 తేదీ నుండి జరగబోవు గణేష్ ఉత్సవాల సందర్భముగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో విద్యుత్ వినియోగించుకొను సదరు వినియోగదారులు, వినాయక చవితి ఉత్సవ కమిటీలకు ఆపరేషన్ సర్కిల్, టిజి ఎన్ పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీరు జి .మహేందర్ సూచనలు చేసారు. గణేశ్ మండపాలను విద్యుత్ లైన్ల క్రింద కాని, ట్రాన్స్-ఫార్మర్ల వద్ద కాని ఏర్పాటు చేయరాదని, వాటికి సమీపంలో కూడా ఏర్పాటు చేయరాదన్నారు. నాణ్యమైన ఐ.ఎస్.ఐ. స్టాండర్డ్ కలిగిన, డ్యామేజి లేని, అతుకులు లేనటువంటి వైర్ల ద్వారా మాత్రమే విద్యుత్ సరఫరా తీసుకొనవాలని, కరంటు పోల్ నుంచి కనెక్షన్ తీసుకొనునప్పుడు, విద్యుత్ సిబ్బంది ద్వారా మాత్రమే తీసుకొనవలెనన్నారు. గణేష్ మండపాల వద్ద నాణ్యమైన "ఇన్సులేషన్" కలిగినటువంటి విద్యుత్ లోడుకు తగిన విధంగా విద్యుత్ వైర్లు మాత్రమే ఉపయోగించవలని, విద్యుత్ వైర్ల జాయింట్ల వద్ద నాణ్యమైన "ఇన్సులేషన్-టేప్" వాడలని, . స్విచ్-బోర్డు, విద్యుత్ పరికరములు భక్తులకు, చిన్న పిల్లలకు అందుబాటులో లేకుండా చూసుకోవాలన్నారు. హై కెపాసిటి డెకోరేషన్ లైట్ల స్థానంలో, లో కెపాసిటి హై ఇల్యుమేనేలేషన్, ఎల్.ఇ.డి. బల్బులు, 'మౌల్డ్ డ్' టైప్ డెకోరేషన్ సీరిస్ లైట్లు వాడి విద్యుత్ వినియోగంను తగ్గించాలని, మండపాల వద్ద విద్యుద్దీకరణ పనులు లైసెన్స్ డ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ లేదా వైర్ మెమ్ ద్వారా మాత్రమే చేపట్టాలన్నారు. ప్రతి సర్క్యూట్ కు ప్రత్యేకించి న్యూట్రల్ ఎర్త్ వైర్ ను సపరేట్ గా తీసుకొవాలని, మండపాల వద్ద ఎర్తింగ్ గుంతలను ఏర్పాటు చేసుకోవాలని, 3 మీటర్ల లోతైన గుంత తీసి ఎర్తింగ్ పైప్ ను మండపమునకు దూరంగా అమర్చుకోవాలని,చిన్న పిల్లలను సమీపంలో ఉన్న విద్యుత్ లైన్లకు, పోల్స్, ఇతరత్రా విద్యుత్ పరికరాలకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. స్థానిక విద్యుత్ సిబ్బంది ఫోన్ నెంబర్లను పెద్ద పెద్ద అక్షరాలలో ఏర్పాటు చేయాలి. టోల్-ఫ్రీ నెంబర్లకు 1912, 18004250028 కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. విద్యుత్ కు సంబంధించి ఎలాంటి విద్యుత్ వైర్లు తెగిపోయి క్రింద పడినట్లయతే, వాటిని తాకకుండా జాగ్రత్తగా ఉండి, స్థానిక విద్యుత్ సిబ్బంది, శాఖ వారికి తెలియజేయాలన్నారు. గణేశ్ విగ్రహాల శోభాయాత్రలో, విద్యుత్ లైన్లను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ఉత్సవ కమిటీలకు ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసారు. అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా తగు జాగ్రత్తలు తీసుకొవాలని, విద్యుత్ శాఖకు సహాకరించాలని కోరారు.

# యుద్ధ ప్రాతిపదికపై చెరువులు గండ్లు పూడ్చివేత

## నీటిపారుదల సర్కిల్ ఎస్, ఈ. ఆనంద్ కుమార్ వెల్లడి



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 5 : ఇటీవల కురిసిన అకాల తుఫాన్ తో, పలు డివిజన్ల పరిధిలో గల చెరువులకు పడిన గండ్లను యుద్ధ ప్రాతి పదిక పై పూడ్చి వేయడం జరుగుతుందని, కల్లూరు జలవనరుల శాఖ సర్కిల్ ఎస్ ఈ ఎం ఆనంద్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. తన కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు . ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఈ సర్కిల్ పరిధిలో గల సత్తుపల్లి, కల్లూరు ,మధిర, డివిజన్ల పరిధిలో మొత్తం 42 చెరువులకు గండ్లు పడగా, వాటిని తాత్కాలిక ప్రాతిపదికపై యుద్ధ ప్రాతిపదికన పూడ్చి వేత పనులను చేపట్టడం జరిగిందన్నారు .మధిర డివిజన్ పరిధిలో 35 చెరువులు కల్లూరు, సత్తుపల్లి, డివిజన్ల పరిధిలో 5 చెరువు కట్టలపై గండ్లు పడగా వాటిని క్షేత్రస్థాయిలో తమ శాఖ తరపున ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి జరిగిన నష్టం పై తగిన అంచనాలు రూపొందించి శాశ్వతంగా అట్టి పనులపై దృష్టి సారిస్తామన్నారు ప్రస్తుతం గండ్లు పోడ్చివేత పనులు మరో రెండు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని ఎస్ ఈ వివరించారు. సాగర్ ఎడమ కాల్వ పరిధిలో కాల్వ కట్టలు కూడా పటిష్టంగా ఉన్నాయని ఈ వర్షాకాల సీజన్కు నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం ఉండదని ఎస్ ఈ ఆనంద్ కుమార్ వెల్లడించారు.

# ఎంపీ వద్దిరాజు 20మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్)–** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర అనారోగ్యానికి గురైన 20మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయమందించారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం నగరం,పరిసర మండలాలు,గ్రామాలకు చెందిన 20మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 5లక్షల 85వేల రూపాయలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన చెక్కులను గురువారం సాయంత్రం ఖమ్మం బురహాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ వద్దిరాజు అందించారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న వారంతా ఎంపీ రవిచంద్రకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయులు దేశానికే ఎంతో ఆదర్శప్రాయులు

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు దేశానికే ఎంతో ఆదర్శప్రాయులు అని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్వాల ఉపాధ్యాయులను సన్మానించారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 20 మంది ఉపాధ్యాయులను కొత్వాల సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉన్నత విద్యను భోదించి దేశానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారని అన్నారు. దేశంలో అందరు ఉద్యోగుల్లో ఉపాధ్యాయులకే అత్యంత గౌరవం లభిస్తుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్రీరామ్మూర్తి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, తాళ్లూరి షణ్ముఖాచారి, లచ్చిరెడ్డి, పెండ్లి రామిరెడ్డి, కృష్ణారెడ్డి, హైస్కూల్ హెడ్ మాస్టర్ టి రమాదేవి, టి శ్రీనివాసరావు, భవాని దేవి, దుర్గ శైలజ, పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్‌లో పనులను పర్యవేక్షించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా సి.టి.ఎల్, పక్కన నిర్మితమై పనులు జరుగుతున్న ఏరియా వర్క్ షాప్ ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి గురువారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన వర్క్ షాప్ లో ఉద్యోగులకు అవసరమైన క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగుల సన్మాన కార్యక్రమాలు , సింగరేణి సంస్థ కార్యక్రమాలు నిర్వహించడానికి స్టేజ్ నిర్మించాలని, డ్రైనేజీ సంబంధించిన కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే హెవీ వెహికల్స్ (ఎస్కార్ట్ , ఎలక్ట్రికల్ టవర్ వ్యాగన్) ప్రైవేట్ వెహికల్స్ పార్కింగ్ చేయడానికి షెడ్డు ఏర్పాటు చేయాలని, అలాగే మంచినీళ్లు త్రాగడానికి ఆరో ప్లాంట్ రూము ఏర్పాటు చేయాలని ,కార్ షెడ్ ఏర్పాటు చేయాలని ,అలాగే ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ప్రతి షెడ్డు పక్కన చెట్లను నాటాలన్నారు. ఉద్యోగులకు అత్యవసరమైన పనులకు సంబంధించి అధికారులతో మాట్లాడడం జరిగిందని, ఏరియా జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడి పనులు పూర్తి చేసే విధంగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి ఎం.అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమన్స్, నాయకులు, ఉద్యోగులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్ థెరిసా 27వ వర్ధంతి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** విశ్వమాత మధర్ థెరిస్సా 27వ వర్ధంతి సందర్భంగా కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచ బస్ స్టాండ్ దగ్గర గల ప్రాజెక్టు హాస్టల్ లోని విశ్వమాత మధర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేసిఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ మధర్ థెరిస్సా సేవాలు చిరస్మరణీయమని, ఆమె చేసిన సేవాలు వెల కట్టలేనివాని , నిరాశ్రయులు , అభాగ్యులు, కాడు పెదలు , కుష్టు రోగులు , క్షతగ్రాస్తులు, క్షయ వ్యాధి వారు, అనాథ పిల్లపై ఆమె చూపించిన ప్రేమ మరువ లేనివని కొనియాడారు. మధర్ థెరిస్సా తన యవజ్జీవితన్నీ పెద ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేసిన మహనీయురాలని, విశ్వమాత గా పేరు తెచ్చుకున్న ఏకైక మహిళా అని అన్నారు. నివాళులర్పించిన వారిలో కటుకూరి వేంకటేశ్వర్లు , కిన్నెర శిరోమణి, విజయ, బానోతు లీల, అలివేలు, కాకటి రాములు, జర్పాల మాంగ్య, వేల్పుల నవీన్ కుమార్, గట్టిగుండే అజయ్ కుమార్, నెలమర్రి సురేష్, సగుర్తి కోటేశ్వర రావు, కనకం ప్రసాదు, మేషపోగు జీవన్ కుమార్ , ఇసనపల్లి వంశీ , తెల్లూరి వెంకన్న, తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా పోషక ఆహార మాసోత్సవ సంబురాలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 5** : కల్లూరు ఐసీ డి ఎస్ ప్రాజెక్టు పరిధిలో గల జీ డీ పీ పల్లి వాచ్యా నాయక్ తండా గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం పోషక ఆహార మాసోత్సవ సంబురాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఏ సీ డీ పీ ఓ రత్తమ్మ మాట్లాడుతూ, తల్లులకు ,పిల్లలకు పౌష్టికాహారం ఎనిమియా, టీ హెచ్ ఆర్ కిషోర్ బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి ఆమె అవగాహన కల్పించారు. తక్కువ కేలరీలలో ఎక్కువ పోషకాలు వచ్చే ఆహారం గురించి సూచనలు చేశారు. అందులో భాగంగా బరువు తక్కువగా ఉన్న వారిని గుర్తించి ప్రభుత్వ దవాఖానకు వారిని తరలించారు. ఈ కార్యక్రమంలో చంద్రుపట్ల ఐసీ డిఎస్ సూపర్వైజర్ సుజాత టీచర్లు రాధ ,కృష్ణవేణి, పిల్లలు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.